అంబేశ్వర ఆయుర్వేద ఫార్మశీ
(రిజిస్టర్డు)
హెడ్ ఆఫీసు: మారుపేరు, వా॥ గో॥ జిల్లా.
సప్తధాతురసాయనం: బలహీనత దోగొట్టి రక్త వృద్ధి, బలము చేకూర్చు దివ్య మూలికా ఫలరసాయనం
వెల రోజులకు వెల రు. 12-00
పరిణామశూలహరి: విరుపు నొప్పి, మాలిమంట, పోటు మొదలగువాటిని నివృత్తిచేయును.
వెల రు. 6-00

ఆంధ్రపత్రిక

302110

Regd. No. M. 1118 FOUNDER: DESODHARAKA K. NAGESWARARAO సంపుటం 51 సంచిక 256

సోమవారం 21-12-1964 ★★★ THE ANDHRA PATRIKA 6 పుటలు : 8 పైసలు

తిరుపతివారి
పేరెంబు బ్రాండ్ చికోరి యిండస్ట్రీస్ వారి
రోజ్‌బ్రాండ్
చికోరి
వుల్లప్పుడు వాడండి.
ఆంధ్రదేశపు కిరిస్టియన్ కంపెనీ
మురుగన్ కంపెనీ

శ్రీశైలంప్రాజెక్టుకు ప్రత్యేకకంట్రోలుబోర్డు: కేంద్రప్రభుత్వంసలహా

ముఖ్యమంత్రి అధ్యక్షతను ఏర్పాటు కానున్నదని మంత్రి ఏ. సి. ప్రకటన

ఆర్థిక, పబ్లిక్ వర్క్సు మంత్రులకు సభ్యత్వం: ప్రాజెక్టు శీఘ్ర నిర్మాణానికి వీలుగా చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 20:

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణమును శీఘ్రంగా కొనసాగించేనిమిత్తము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు ఒక కంట్రోలుబోర్డును ఏర్పాటుచేస్తున్నారు. ఇది నాగార్జునసాగర్ కంట్రోలుబోర్డు నమూనాలో వుంటుంది.

కేంద్ర ప్రభుత్వము సలహాను పురస్కరించుకొని ఏర్పరుస్తున్న ఈ బోర్డుకు నాగార్జునసాగర్ బోర్డుకు వలెనే ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షులుగా వుంటారు.

నేడు ఢిల్లీనుండి తిరిగివచ్చిన వెంటనే పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ బోర్డులో రాష్ట్రప్రభుత్వము కేంద్ర ప్రభుత్వాల ప్రతినిధులు వుంటారని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

బోర్డు అధ్యక్షులు, ముఖ్యమంత్రి గాక కంట్రోలుబోర్డులో పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, ఆర్థికమంత్రి డా. యం. చెన్నారెడ్డి, సి. డబ్ల్యు. డి. అదనపు కార్యదర్శి శ్రీ జి. ఎ. నరసింహారావు, ఆర్థికకార్యదర్శి ఈ యం. ఎ. అబ్బాసీ, పి. డబ్ల్యు. డి. ఆర్థిక సలహాదారు డు శ్రీ రాఘవరావు, చీఫ్‌ఇంజినీరు శ్రీ ఎం. ఎ. రహమాన్ (రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు) కేంద్రప్రభుత్వము తరఫున ఆర్థిక, ఇరిగేషన్ మంత్రిత్వ ప్రతినిధులు, జలవిద్యుత్ సంఘంనుండి ప్రతినిధిసభ్యులుగా వుంటారు. రాష్ట్ర పి. డబ్ల్యు. డి. డిప్యూటీకార్యదర్శి శ్రీ మధుసూదనరావు, శ్రీశైలం కంట్రోలు బోర్డుకు కార్యదర్శిగా ఉంటారు.

శ్రీశైలం కంట్రోలుబోర్డును నిర్మిస్తూ ప్రకటన అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడుతోందనీ వెంరోజులలోగా బోర్డు మొదటి సమావేశము జరిపించాలని ప్రయత్నిస్తున్నట్లు పబ్లిక్‌వర్క్సుమంత్రి తెలియజేశారు.

జనరేటర్లతోనూ ప్రాజెక్టుకు రు 51 కోట్లు ఖర్చు అంచనావేయబడిందనీ, ఇంతవరకు భవనాలు, విద్యుత్‌సరఫరాకు రు 5 కోట్లు వరకు ఖర్చు అయినట్లు శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

"నాగార్జునసాగర్ డాముకన్న శ్రీశైలం డాము కొంచెము కష్టము, క్లిష్టము అయింది. కాఫర్ డాము పొడవు 120 అడుగులు వుంటుంది. డాము మధ్యభాగము కాంక్రీటుతో నిర్మింపబడనున్నది. ఇరువైపుల కట్టడపునకు నిర్మింపబడనున్నవి. పునాదులుగా నాగార్జునసాగర్ డాముకంటే లోతుగావుంటాయి. డాము నిర్మాణమునకు ప్రపంచవ్యాప్తముగా టెండర్లు పిలువబడినాయి. దేశంలోనుండి విదేశాలనుండి అవేకము వచ్చాయి. ఇంగ్లండు, ఫ్రాన్సుల నుండి వచ్చినవికూడా వున్నాయి. శ్రీశైలం బోర్డు ఏర్పడినతరువాత దీని పరిశీలన జరుగుతుంది.

ఆనలు డాము నిర్మాణమువచ్చే ఆర్థిక సంవత్సరములో ప్రారంభమువచ్చును. ప్రస్తుతపు కార్యక్రమం ననుసరించి 1970-71 నాటికి ప్రాజెక్టు నిర్మాణము పూర్తి అవుతుంది. నిర్మాణమును శీఘ్రముగా జరిపించే నిమిత్తము ఇప్పుడే బోర్డు నిర్మాణము జరుగుతున్నది" అని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

తుంగభద్ర ఎగువ కాలవ

తుంగభద్ర ఎగువకాలవకు అదనముగా కోటి రూపాయలు సహాయం చేయడానికి భారత ప్రభుత్వంవారు అంగీకరించినట్లు పబ్లిక్ వర్క్సుమంత్రి తెలియజేశారు. తుంగభద్ర ఎగువకాలవ మొదటి దశను నాల్గవ ప్రణాళిక మొదటి సంవత్సరమునకు పూర్తిచేసి రెండవ దశను వెంటనే ప్రారంభించడానికి వీలుగావచ్చే ఏడాదికికూడా ఇల్లాగే అదనపు సహాయం లభించగలదని ఆశిస్తున్నట్లు శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. కోటి రూపాయల పైచిలుకు ఖర్చుతో రెండుదశలు పూర్తి అయినప్పుడు ఆంధ్రప్రాంతములో 1.19 లక్షలు మైనూరులో 80 వేల యకరాలు సాగుకాగలవని అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు

తెలంగాణాలోని పోచంపాడు ప్రాజెక్టుకు నాల్గవ ప్రణాళికాకాలానికి రు 25 కోట్లు ఏర్పాటు జరిగిందనీ. ప్రాజెక్టు నిర్మాణము సత్వరముగా జరుగుటకు అవసరమైన చర్యలన్నింటినీ ప్రభుత్వము వచ్చే ఏడాదే తీసుకోగలదనీ పబ్లిక్‌వర్క్సుమంత్రి చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి సంతవరకు కేంద్రం వర్షమాన సంవత్సరానికి రు 4 కోట్లు నుంజారు చేయడము వచ్చే సంవత్సరానికి రు 9 కోట్లు అదనపు సహాయం వాగ్దానము చేయడము సంతోషకరమని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు. ఇదుసలవ ప్రాజెక్టు నిర్మాణము త్వరగా జరుగగలదనీ, 1966 నుండి కృష్ణాడెల్టాకు ఈ ప్రాజెక్టు నుండి నీరు అభిస్తుందనీ 1965 లోనే రెండవ పైరుకు నీరు సరఫరా కాగలదనీ ఆయన చెప్పారు.

రామగుండంలో 200 మెగావాట్ల థర్మల్ కేంద్రము ఏర్పాటు విషయంలో డా॥ థర్మ తేజా సమర్పించిన పథకమును భారత ప్రభుత్వమువారు ఆమోదించారనీ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము డా॥ తేజాలు ఒప్పందము చేసుకోవలసి వుందని శ్రీ ఎ. సి. తెలియజేశారు. ఒప్పందముపై సంతకాలు బహుశా జనవరి 10 న హైదరాబాద్‌లో జరుగగలవని మంత్రి చెప్పారు.

ఒకప్పుడు అంతా ఒకే భూఖండం!

న్యూఢిల్లీ, డిశంబరు 19: ఒకానొకప్పుడు ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా ఖండాలు ఒక పెద్ద ఖండంగా కూడిఉన్నాయని, మధ్యప్రదేశ్‌లో నివసిస్తున్న 'గోండ్' కొండజాతి పేరిట అది 'గోండ్వానా భూమి'గా పిలువబడేదని తెలుస్తున్నది.

ఇక్కడ అంతర్జాతీయ భూగర్భ శాస్త్రవేత్తల సభలో చదువబడిన ఒక విజ్ఞాన పత్రంలో ఈ విషయాలు వెల్లడైనాయి.

ఆ ఖండంయొక్క చరిత్రలో ఒకానొక దశలో సముద్ర 'హస్తాలు' భూమిలోనికి చొచ్చుకుని పోయాయని, అటువంటి ఒక 'హస్తం' ఇప్పుడు మధ్యప్రదేశ్‌లోని ఉమారియా జిల్లాకేంద్రంగా ఉన్న స్థలానికి అతి చేరువకు వెళ్ళిందని భావించబడుతున్నది.

ఈ విజ్ఞానపత్రం సుమారు 20 కోట్ల సంవత్సరాల క్రితం నాటి పెర్మో-కార్బొనిఫెరస్ యుగం అనబడే యుగంలో భూమి, సముద్రం ఏ విధంగా పంపిణీ అయినాయో వివరిస్తున్నది.

ఉరూగ్వేలోని 'గోండ్వానా' శిలలు, బ్రెజిల్‌లోని రియోగ్రాండ్ డూసూల్ సముద్రపు మధ్యఉన్న సంబంధాన్ని గూర్చి వివరించే విజ్ఞానపత్రంకూడా ప్రాచీనకాలంలోని 'గోండ్వానాభూమి' చరిత్రమునురించి కొంత సమాచారాన్ని తెలియచేస్తున్నది.

గరిష్ఠస్థాయిలో ఇక బియ్యం దిగుమతి

జనవరి 14 న. ఆంధ్ర, మదరాసు, మైసూర్ రాష్ట్రాల్లో ఆహారసంస్థకు ప్రారంభోత్సవం

కోయంబత్తూరు, డిసెంబర్ 19:

కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సంవత్సరాంతానికి దేశంలో ఆహారపరిస్థితి చాలా సంతృప్తికరంగా ఉన్నదనీ, ఈ సంవత్సరం మిత్రదేశాలనుంచి వచ్చే దిగుమతులతో పదిలక్షల టన్నులమేరకు బియ్యాన్ని నిలవచేయటానికి భారత ప్రభుత్వం యత్నిస్తున్నదనీ తెలియజేశారు.

1964 కు నిర్ణయించబడిన దిగుమతి కోటా దాదాపు పూర్తిగా అందిందనీ, వచ్చే సంవత్సరం, గరిష్ఠస్థాయిలో దిగుమతిచేసుకోటానికి కార్యక్రమం రూపొందింపబడుతున్నదనీ ఆహారమంత్రి తెలిపారు. ప్రస్తుతం ఏటా ఆరులక్షల మెట్రిక్‌టన్నుల బియ్యం దిగుమతి అవుతున్నదన్నారు.

వచ్చే సంవత్సరం, గోధుమ దిగుమతులు 65 లక్షల టన్నులవరకు ఉండవచ్చునని ఆయన సూచించారు.

ఉత్పత్తిని గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రప్రభుత్వాలు తమ తమ ప్రాంతాల్లో వ్యవసాయోత్పత్తిని పెంపొందించటానికి కృషి సాగిస్తున్నాయనీ, దీనివల్ల రాష్ట్రాలు లక్షగుతున్న ఎరువుల సప్లయిలతో 60 శాతం మాత్రమే యివ్వటం సాధ్యం అవుతున్నదని కేంద్రమంత్రి తెలిపారు.

ప్రభుత్వరంగంలో నెలకొల్పదలచిన పెద్ద బియ్యపు మిల్లులలో ఆరు మిల్లులతలాలు యంత్రాలు, జపాన్, జర్మనీలనుంచి 1965 జనవరి ఆరంభంలో రానున్నదని చెప్పారు.

ఆహారపంపిణీ, మదరాసు 'పాంగల్' రోజున లాంఛనంగా ప్రారంభింప బడుతుందటూ, ఆంధ్ర, మైసూర్‌లలో దీని శాఖలు ఏర్పాటవుతాయనీ, కేరళలోగూడా త్వరలో ఒక శాఖను నెలకొల్పటం జరుగుతుందనీ శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

నౌషీరా ప్రాంతంలో పాక్ తోసంఘర్షణలు

8 మంది పాకిస్తానీలు హతం

జమ్మూ, డిసెంబరు 20: ఇటీవల నౌషీరాప్రాంతంలో పాకిస్తానీలు, భారత సైనికులమధ్య జరిగిన సంఘర్షణలలో ఎనిమిది మంది పాకిస్తానీలు మరణించారని ఇక్కడ అధికారికంగా తెలియచేయబడింది.

పాకిస్తాని సైనికులు, సాయుధపాణులైన రజాకార్లు అరుపొద్దు భారతప్రాంతంలోకి చొచ్చుకొనివచ్చారు. వారు ముందుకు సాగకోవటానికి చేసిన ప్రయత్నాలను భారత సైనికులు విఫలం చేశారు.

భారత్ సమితి పరిశీలకబృందానికి పాకిస్తాన్ యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్టు ఆరోపణలు చేసింది.

వెలెన్‌స్కీ రాజీనామా

శాలిస్బరీ, డిసెంబర్ 19: ప్రతిపక్ష మయిన లిబరల్‌పార్టీ నాయకత్వానికి నర్రాయ్ వెలెన్‌స్కీ రాజీనామా నిచ్చారు. ఆయన లండన్ ఆస్పత్రిలో శస్త్రచికిత్స పొందుతున్నాడు.

గుజరాత్ చమురుశుద్ధికర్మాగారానికి పరికరాలు, సామగ్రి సప్లయికొరకు రష్యన్ ఎగుమతులసంస్థతో భారతప్రభుత్వ చమురు—ఇంధన వాయువుసంఘం ఈనెల 16—న ఒక ఒప్పందం గావించుకున్నది. సంఘం అధ్యక్షులు శ్రీ పి. ఆర్. నాయక్ రష్యా తరఫున శ్రీ పి. టెసెలోవ్ సంతకాలు చేశారు.

4-వ ప్రణాళికలో రు. 1500 కోట్ల పెట్టుబడితో ఆరోగ్య కార్యక్రమం

డాక్టర్ సుశీలానయ్యర్ వెల్లడి: గ్రామీణప్రాంతాల్లో వైద్యులకు న్యాయమైన పరిహారం

ఇండోర్, డిసెంబర్ 20:

నాల్గవ ప్రణాళికాకాలంలో ఆరోగ్యశాఖ తలపెట్టిన రు 2827 కోట్ల పెట్టబడిని, దాదాపు సగానికి తగ్గించినప్పటికీ తమ శాఖ బాగా భారీ ఆలోచనలతోకూడిన ఆరోగ్య కార్యక్రమాన్ని వ్యవస్థీకరించిందని కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి డా॥ సుశీలానయ్యర్ పేర్కొన్నారు.

దేశంలోని 4 వేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోను 500 పైచిలుకు కేంద్రాలు యిప్పుడు వైద్యులు లేకుండా పనిచేస్తున్నాయని ఆమె చెప్పారు.

ఇండోర్ ప్రెస్‌క్లబ్ యిచ్చిన విందులో ప్రసంగిస్తూ డా. నయ్యర్ పై విధంగా తెలియజేశారు.

గ్రామాలలోని ప్రధానమైన ఆరోగ్య పథకాలను కొన్నిటిని ఆమె ప్రస్తావించారు. అంటువ్యాధులు, మానసికవ్యాధుల నిర్మూలనకు ఉద్దేశించబడిన వివిధ జాతీయ కార్యక్రమాలు, సర్వింగులో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు, శిక్షణ సదుపాయాల విస్తరణ, మానసిక వ్యాధుల చికిత్సా కేంద్రాల స్థాపన, పుట్టుకురుపు నివారణ కేంద్రాలు, ప్రాంతీయ పుట్టుకురుపు చికిత్సా కేంద్రాలు, ఔషధాలు, శాస్త్రీయ ప్రయోగశాలల-లాబొరేటరీ సామాగ్రుల అభివృద్ధి, జిల్లాస్థాయి ఆస్పత్రులకు సంచార చికిత్సాలయాల ఏర్పాటు.

ప్రాథమిక చికిత్సా కేంద్రాలలో వైద్యులకొరతను ప్రస్తావించి, వైద్యులకు, నర్సులకు, తదితర సిబ్బందికి తగు గృహవసతి, తదితర సదుపాయాలు లభించనపోవటం పెద్ద చిక్కుగా ఉన్నదని కేంద్ర ఆరోగ్యమంత్రి వివరించారు. గ్రామాల్లో స్వంతప్రాక్టీసుకు మంచి అవకాశం లేకపోవటం గూడా ఆ ప్రాంతాల్లో వైద్యుల కొరతకు యింకొకకారణ మన్నారు,

అలాంటి ఉద్యోగాలను ప్రాక్టీసుకు వీలులేని వాటినిగా ప్రకటించి, పశ్చిమ బెంగాల్ పంజాబ్ ప్రభుత్వాలు చేసిన పద్ధతిలో అలాంటి వైద్యులకు న్యాయమైన పరిహారం చెల్లించటం సుంచివిగా కనిపిస్తున్నదని డా. నయ్యర్ చెప్పారు.

ప్రజల్లో ఆరోగ్య భావాలను గురించి ప్రచారం చేయాలని ఆమె సూచించారు. ఈ పథకము ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు, మధ్యతరగతి దిగువస్థాయివారికి ప్రయోజనకరంగా ఉండగల దన్నారు.

కుటుంబనియంత్రణ సాధనాల ఉత్పత్తికి ఫ్యాక్టరీ

దేశంలో కుటుంబనియంత్రణకు ప్రోత్సాహం యివ్వటానికిగాను, ప్రభుత్వరంగంలో కుటుంబనియంత్రణ సాధనాల తయారీకి ప్రభుత్వరంగంలో త్వరలో ఒకఫ్యాక్టరీని వెలకొల్పనున్నట్లు ఆరోగ్యమంత్రి వెల్లడించారు.

బెర్లిన్‌పై సంప్రతింపులు

పశ్చిమ బెర్లిన్ డిసెంబరు 19: బెర్లిన్ నగరం మొత్తానికి సంబంధించిన సమస్యలపై నలుగో సంప్రతింపుల స్థాయిలో సంబంధాలకు తాను సిద్ధమేనని పాశ్చాత్యరాజ్యాలు మూడూ తూర్పు బెర్లిన్‌లోని రష్యన్ అధికారి శ్రీ పావిన్‌కు తెలిపాయి.

చిటగాంగ్‌లో పోలీసు లాఠీఛార్జి

ఢాక్కా, డిసెంబరు 20: అధ్యక్ష ఎన్నిక ప్రచారసభలలో శ్రీ అయూబ్, ప్రతిమా జిన్నాలు ఉపన్యసించాక విన్న చిట్టగాంగ్‌లో రెండుపోటీపార్టీల మద్దతుదారులకు దిగగా పోలీసులు లాఠీలు ప్రయోగించి చెదరగొట్టారు. మాజీ మంత్రి అబ్దుల్ రహమాన్‌ఖాన్ సహా ముగ్గురిని నిర్బంధంలోకి తీసుకున్నారు. అయూబ్ ప్రసంగించిన బేసిక్ డెమొక్రాట్ల సభలో వ్యతిరేకులు అల్లరిచేశారు.

శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి కావాలి

విద్యామంత్రి శ్రీ చాగ్లా ఉద్ఘాటన: పంజాబ్ విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం

చండీఘర్, డిసెంబరు 19:

దేశంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించవలసి యున్నదని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడిక్కడ ఉద్బోధించారు.

ఇది శాస్త్రం, సాంకేతికశాస్త్రాల యుగం. మన యువతీ యువకులను ఈ యుగానికి తగినట్టుగా తీర్చిదిద్దాల్సిఉన్నదని ఆయన పంజాబు విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసమిస్తూ తెల్పారు.

ఈ విశ్వవిద్యాలయం ఆయనకు 'డాక్టర్ ఆఫ్ లా' గౌరవపట్టప్రదానం కావించింది.

శ్రీ చాగ్లా చరిత్రను అధ్యయనం చేయవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు. జాతీయ దృక్పథంతో చరిత్రను తిరిగి వ్రాయటానికి సరియైన చరిత్రకారులను రూపొందించాలని ఆయన కోరారు.

పౌరుడు 'ఉత్తమ జీవితాన్ని' నడపటమెలాగో నేర్పటమే విద్యయొక్క లక్ష్యంగా ఉండాలని ఆయన చెప్పారు.

భాషాసమస్యనుగూర్చి మాట్లాడుతూ ఆయన జాతీయసమైక్యతదృష్ట్యా దేశానికి ఉమ్మడిభాష ఉండటం అవసరమన్నారు.

1,292 మంది విద్యార్థులకు డిగ్రీలు, డిప్లొమాలు యివ్వబడినాయి.

అఖిలభారత విద్యాసర్వీసు ఏర్పడాలని తాము తీవ్రంగా కాంక్షిస్తున్నామని, దీని సృష్టికి పంజాబు ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ సూత్రప్రాయంగా అంగీకరించినందుకు సంతోషిస్తున్నామని శ్రీ చాగ్లా తెల్పారు. విద్య సమష్టి జాబితాలో చేర్చబడితేతప్ప జాతీయ విధానం నిర్వహణం సాధ్యంకాదని, ఈ దెసలో కాంత అభివృద్ధి జరిగిందని ఆయన చెప్పారు.

ఉపాధ్యాయులకు అఖిలభారత ప్రాతిపదికన్నా గుర్తింపు ఉండాలని తాము కోరుతున్నామని, అందువల్ల ఉపాధ్యాయులకు జాతీయ బహుమతులను ఏర్పాటుచేశామని, ఉపాధ్యాయులు జాతీయసంస్థను వెలకొల్పామని శ్రీ చాగ్లా తెల్పారు.

విశ్వవిద్యాలయాల్లో పోస్టు—గ్రాడ్యుయేట్ విభాగాలను పటిష్టంచేయాలనిఆయన కోరారు.

వరదనిరోధక పథకాలు

హైదరాబాద్‌కు నిపుణులబృందం

హైదరాబాద్, డిసెంబరు 20: దెల్లా ప్రాంతాలలో వరదనిరోధక పథకాలు సూచించే నిమిత్తము శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి అధ్యక్షతను కేంద్ర ప్రభుత్వము నియమించిన నిపుణుల సంఘం రాష్ట్రంలో వారం రోజులపాటు పర్యటించే సందర్భములో నేడు ఇక్కడికి వచ్చారు. కృష్ణా, గుంటూరు, గోదావరిడెల్టా ప్రాంతాలలో పర్యటించి ఈ నిపుణులసంఘం వారు తిరిగి 22 న హైదరాబాద్ వస్తారు.

కేరళ రాజకీయ పరిస్థితి

కాంగ్రెసు కార్యవర్గం చర్చ

న్యూఢిల్లీ, డిసెంబర్ 20: కాంగ్రెస కార్యవర్గము నేడు రాసున్న సాధారణ ఎన్నికలదృష్ట్యా కేరళలోని రాజకీయ పరిస్థితిని చర్చించారు.

దుర్గాపూర్ కాంగ్రెసు మహాసభలకు ఆహ్వానము తయారుచేయుటకు ప్రధానముగా ఈ సమావేశము ఏర్పాటు అయినప్పటికీ కేరళలో ఎన్నికలకు కాంగ్రెసు ఎత్తుగడగూర్చి విశేష కాలం వినియోగమైంది.

సమావేశానంతరము పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జనవరి 6 న దుర్గాపూర్ కాంగ్రెసుమహాసభలు తరువాత శ్రీ పాటిల్ కేరళను సందర్శించి తమకు వివేచిత అందజేయగలరని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ తెలియజేశారు.

ప్రశ్నలకు సమాధానముగా కేరళ ఎన్నికలకు ఇతర రాజకీయపక్షాలతో కాంగ్రెసు సమ్మేళనముగూర్చి నేటి సమావేశములో చర్చ జరుగలేదని శ్రీ కామరాజ అన్నారు.

కేరళపై చర్చను కాంగ్రెసు అధ్యక్షుడు ప్రారంభించగా సభ్యులందరు పాల్గొన్నారు.

కాంగ్రెసు అధ్యక్షులు, ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిగాక నేటి సమావేశానికి వచ్చినవారిలో శ్రీయుతులు మొరార్జీదేశాయి, జగ్‌జీవన్‌రాం, డా.రామ్‌సుభాగ్‌సింగ్, వై. బి. చవన్, సాదిక్ అలీ, బిజు పట్నాయక్, ఎస్. కె. పాటిల్, యస్. నంజీవరెడ్డి, డి. సంజీవయ్య, గుల్జారీలాల్ నందా, ప్రధాన కార్యదర్శి శ్రీ మనయన్, ప్రత్యేకాహ్వానితుడు శ్రీ టి. టి. కృష్ణమాచారి, శ్రీ స్వరణ్ సింగ్‌లు వున్నారు.

శ్రీ శంభుప్రసాద్

హైదరాబాద్, డిసెంబర్ 20: ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శిరెంక శంభుప్రసాద్ నిన్నరాత్రి విమానములో మద్రాసు నుంచి సతీసమేతముగా ఇక్కడికి వచ్చారు. (స్వ. వి.)

పాలస్తీనాపై అమెరికా బాంబుల దాడులు

ఆఫ్రికన్ పేటలు కాంగో విప్లవకారుల అధీనం

లియోపోల్డ్‌విల్లే, డిసెంబరు 19: తూర్పు కాంగోలోని అరుగుబాటు దారుల పట్టణం పాలిస్పై కాంగో ప్రభుత్వవిమానాలు అమెరికా వద్ద అరువుగా తీసుకున్న బి-26 తేలిక బాంబర్లు—వీటిని క్యూబన్ ప్రవాసులు నడుపుతున్నారు బాంబు పట్టుగా దాడులు సాగిస్తున్నాయి. అరుగుబాటుదారులు ఈ పట్టణంపై సాగిస్తున్న దాడులను నిరోధించేందుకు ప్రభుత్వ సైన్యాలు తిప్పికొట్టడానికి ఈ విమానాలు సహాయపడుతున్నాయి. నగరంలోని ఆఫ్రికన్ పేటలు తిరుగుబాటుదారుల ఆధీనంలో వున్నాయి. విదేశీయులు, యూరోపియన్ వాణిజ్య ప్రాంతం ప్రభుత్వ సైన్యాల ఆధీనంలో వున్నాయి. గతవారంలో 30 మైళ్ళ ఉత్తరాన ఫుర్‌గామిలోని ప్రభుత్వ సైన్యం శత్రువు కదలికలు అడ్డగించి వెనక్కి రావలసి వచ్చింది.

ఇందిరాగాంధీ రాక

న్యూఢిల్లీ, డిశంబరు 20: సమాచార ప్రచారశాఖలమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ బర్మాలో వాలుగురోజుల పర్యటనను ముగించుకుని నేడిక్కడకు తిరిగివచ్చారు.

కొరియా విదేశమంత్రి

న్యూఢిల్లీ, డిశం 20: కొరియా రిపబ్లిక్ విదేశమంత్రి డా. టాంగ్‌సాన్‌పీ నేటి ఉదయం వచ్చారు. రెండు రోజులుంటారు.

పారిస్, డిసెంబరు 18: మాస్కోలో మార్చి 1 నుంచి ప్రారంభం కానున్న ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల సన్నాహక సమావేశంలో పాల్గొనడానికి ఇండోనేషియా పార్టీ విరాకరించినట్లు నమ్మదగిన వార్తా సంస్థ ప్రకటించింది. ఇది ఏకదేశ సమావేశమని వ్యాఖ్యానించింది.

ట్రైయినింగు

కైల్వేపోస్టల్ డిపార్టుమెంట్లలోఉద్యోగానికి విద్యార్థి,విద్యార్థినులకుశిక్షణఇవ్వబడును.విద్యార్థులు తెల్పుతారు. 1 M. O వేయుటకలదు. Principal, S.V U.T.T. College, బండ్లవీధి, తిరుపతి.(Regd. by Govt.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
టెండరు నోటీసు

కర్నూలు గవర్నమెంటు జనరల్ ఆసుపత్రికి కావలసిన ఆహార తదితర పదార్థములు 1-4-1965 నుండి 31-3-1966తేది వరకు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు 1965 వ సంవత్సరము జనవరివెల 4 వ తారీఖు సోమవారము మధ్యాహ్నము 2 గంటల వరకు తీసుకొనబడును. టెండరు ఫారములు పొందగోరువారు యెనిమిది గ్రూపులుకుగ్రూపు ఒకటింటికి రూ. 5/-(రూపాయలు ఐదు మాత్రము) ప్రకారము గవర్నమెంటు ట్రెజరీలో "XXIII మెడికల్, జె, సిపలేనియస్" హెడ్డు క్రింద చలాను కట్టి యీ దిగువచిరునామాకు దరఖాస్తు సంపుకొనవలెను. సేల్సు టాక్సు రూపాయకు రెండు పైసలు చొప్పున ప్రతి గ్రూపుకు నగదు రూపమున కట్టవలెను. తక్కిన వివరములు ఆతదువరి టెండరు ఫారములో నవో లభించును.

బి. చలపతినాయుడు, యం. యస్.

కర్నూలు 10-12-64 } సూపరింటెండెంటుగవర్నమెంటు జనరల్ ఆసుపత్రి, కర్నూలు.

ప్రకటన

సోంపేట తాలూకా, కుత్తుం గ్రామం కాలి అమవోబు సూర్యనారాయణగారు చేసినది యేమి అనువోబు సూర్యనారాయణ, యీబాంజెన్న 2రుము ఏకోదరులము. అనువోబులేటు- జనాత్మనలవారిగారి కుమారులుళ్ళము అయివున్నాము మాకు సోంపేట తాలి, కుత్తుం,రుషికుద్ద అనుదాల పుట్టుగ గ్రామంలో భూములున్నుఖుండ్లున్ను కలవు. మా అన్నదమ్ములు యిరువురులో మనస్పర్థలు బాతమయి అయియుండుటచేతనున్నూ మా తండ్రిగారు సుమారు 12 సంవత్సరముల క్రిందట మా అన్నులు వెడకుండుటకై మా అన్నులలో కొంత భాగం మా అన్నగార్కి, కొంతభాగం నాకు దాఖలు పర్చి శుక్రాదులుకొరకు అప్పగించినారు.అట్లు జర్గుచూ యుంటూయుండగా మా తండ్రిగారు మమారు 3 సం॥రలు క్రిందట చనిపోయినారు. అంతటనుండి సదరాస్తులు సమానముగా వాటాలు వేసి దానవిక్రయ సత్వాధికారములుతో మనము అనుభవించే యేర్పాటు చేయమని కోరుచున్నాను. నామాటలు లక్ష్యము చేయక కాలయాపన చేయుచూ, దురలవాటులకు లోనై సదరాస్తులను అన్యాక్రాంతము చేయుచున్నారు.

సదరు మా అన్నులుపైని తనఖాలు క్రియముఖ, ప్రామిసరీనోట్లపై అన్యాక్రాంతము చేయుటకు సిద్ధముగా యున్నట్లు నాకు తెలిసినది. నా అనుమతి లేదేమి లిఖిత వాగ్యాక్రమైన అన్యాక్రాంతములు చేసిన నన్ను Bind చేయనేరవు.

నాచే యీప్రకటన అనుసరించగలందుల్కు కోరుచున్నాను.

(సం) అనువోబు సూర్యనారాయణ,
కుత్తుం గ్రామం, రుషికుద్ద పోస్టు,
(వయా) సోంపేట, శ్రీకాకుళం జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పబ్లిక్‌వర్క్సు (ప్రాజెక్టు)
డిపార్టుమెంటు
టెండరునోటీసు నం॥ 12/64-65

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను, సీలువేసిన టెండర్లు నాగార్జునసాగరు కెనాల్సు వర్కిల్ సూపరింటెండింగు యింజనీరువారిచే గుంటూరులో వారి ఆఫీసు నందు ది. 25-1-1965 పాయంత్రము 4 గం॥ల వరకు తీసుకొనబడును.

1. నాగార్జునసాగరు కుడికాల్వ మీద పై 52-5-165 వద్ద ఎస్కేప్-కమ్-అప్ టేక్ రెగ్యులేటరు నిర్మాణము.

2. నాగార్జునసాగరు కుడికాల్వ మీద మై॥ 57-0-475 వద్ద అప్ టేక్ రెగ్యులేటరు నిర్మాణము.

కాంట్రాక్టు ఫారము: ఎల్.యస్ (LS)
ధరావతుసొమ్ము:అయిటం-1 రు 10,500
అయిటం-2 రు. 3200
పని పూర్తిచేయుటకు కాలపరిమితి:-
అయిటం-1-15 నెలలు
అయిటం-2-12 నెలలు
టెండరు షెడ్యూలు ఖరీదు సెల్పుటాక్సుతో సహా ప్రతి ఒక్క కాపీకు:-
అయిటం-1-రు. 15-82 పై
అయిటం-2-రు. 13-78 పై

2. టెండరు ఫారములకు దరఖాస్తులు ది 20-1-65 నగాని, అంతకుతోడుగాని పంపవలయును.

పై నుదహరించిన టెండరు ఫారములు ఖరీదు పే ఆర్డర్ అడ్వాన్సు ఆఫీసరు, నాగార్జునసాగరు ప్రాజెక్టు, మాదెర్లవారి పేర, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులో డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించి, సదరు డిమాండ్ డ్రాఫ్ట్‌ను టెండరు ఫారములకొరకు పంపుచున్న దరఖాస్తులో, సూపరింటెండింగ్ యింజనీరు, నాగార్జునసాగరు కెనాల్సు సర్కిలు, గుంటూరు వారి ఆఫీసుకు పంపి, టెండరు ఫారములను 22-1-65 నగాని, అంతకు తదుపరిగాని పొందవచ్చును.

గమనిక :-శ్రీ నాగార్జునసాగరు కెనాల్సు చీఫ్ యింజనీరు వారివద్ద రు. 50,000 లు,ఎమ్.యస్.డి పాటిట్టు చేసి నిర్ణీతమైన బాండు వ్రాసిన వారు పై నుదహరించిన ధరావతులో 2/5 వ వంతు మాత్రమే చెల్లించవచ్చును.

(సం) కె. నాగేశ్వరరావు,
సూపరింటెండింగ్ యింజనీరు, నాగార్జునసాగరు కెనాల్సు సర్కిలు, గుంటూరు-4.
15-12-64.

ఉచితసౌకర్యాల పేరిట మంత్రులకయ్యే ఖర్చులు

లోక్‌సభలో కామత్ ఘాటైన విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 18: ఈ పేద దేశంలో గాంధి భక్తులమని చెప్పకొనే మంత్రులు జీతభత్యాలు కాక ఉచితసౌకర్యాలపేరిట వేలకు వేలు ప్రజాధనం వెచ్చించటం అనుచితమని శ్రీ హెచ్. వి. కామత్ నేడు లోక్‌సభలో ఘాటుగా విమర్శించారు.

నీరు, విద్యుచ్ఛక్తి, కుర్చీలు బల్లలు వగైరా మంత్రులకు ఉచితంగా సరఫరా చేయరాదనీ, కావాలిస్తే జీతాలను కొంచెం పెంచవచ్చునని సూచిస్తూ శ్రీ కామత్ ఒకబిల్లును తీసుకువచ్చారు. దానిని ప్రతిపాదిస్తూ ఆయన ఇట్లా అన్నారు: మంత్రులు తీసుకొనే జీతభత్యాలకంటే ఈ ఉచిత సౌకర్యాలపేరిట వారి నిమిత్తం వ్యయమయేది ఎక్కువగా వుంది. అన్నంకంటే ఆధరువు ఎక్కువ అన్నట్లుగా వుంది. అంతా కలుపుకొంటే కేంద్రంలో కాబినెట్ మంత్రికి నెలకు ఆరు వేలవరకూ ముట్టుతున్నట్లు పూర్వం ఆడిటర్‌జనరల్‌గా వున్నవారొకరు అన్నారు.

టి. టి. కె: బహుశా ఆయన ఆ అంచనాలను సాయంత్రం 6 గంటల తర్వాత వేసి వుంటారు.

కామత్: అదేమిటో మనుగా వేందుకు ఒక దాడి జరిపించరాదూ?

శ్రీ కామత్ తన ప్రసంగం కొనసాగిస్తూ ఇట్లా అన్నారు: ఈ సభకు సమర్పించిన లెక్కలుచూస్తే కొంతమంది మంత్రులకు నీటికీ, విద్యుచ్ఛక్తికీ అయిన ఖర్చు 300 రూ. ల నుంచి 600 రూ. ల వరకూ వుంటున్నట్లు కనిపిస్తోంది.

లక్ష్మీకాంతమ్మ: ఆ నీరు అంతా మంత్రులే తాగారంటారా?

కామత్: మంత్రులు విద్యుచ్ఛక్తికూడా తాగుతారా అని కొందరు గ్రామస్తులనన్ను అడిగారు.

మళ్ళీ కామత్ తమ ప్రసంగాన్ని ఇట్లా సాగించారు: వీరికి 'హుందాతత్వం' సంచులవి అలవెన్సు) వేరే వుంది. దానిని నిర్దిష్టప్రయోజనానికి ఎంతమంది వినియోగిస్తున్నారో వేను చెప్పలేను. 1952 ఆగస్టు 12 నుంచి వెనుకటికూడా, ఈ భత్యాన్ని. కాబినెట్ మంత్రులు తీసుకోవచ్చునని ప్రభుత్వం ఉత్తరువుచేసినట్లు ఒక పత్రిక ఈమధ్య ప్రచురించింది. అంటే అంతా 70 వేల పైచిలుకు ఒక్కలాటుగా వస్తుందన్నమాట ఇది ఖజానాను కొల్లగొట్టటం తప్ప మరొటికాదు.

గాంధిభక్తులమని చెప్పకొంటూ మంత్రి పదవులు అధిష్ఠించినవారు తాము చేసేది ఈపేద దేశం తమనుంచి ఆశించినది దేవేమో ఒక్కసారి ఆలోచించాలని నామనవి.

శ్రీ కామత్ ప్రసంగం పూర్తి కాకుండానే సభ ముగిసింది. ఈ బిల్లుపై చర్చ మరొక 'అనధికార తీర్మానాలరోజున' కొనసాగుతుంది.

ఈ బిల్లులో శ్రీ కామత్‌మంత్రుల జీతాలను 2250 నుంచి 2500 కూ, ఉపమంత్రులజీతాలను 1750 నుంచి 2000 కూ పెంచాలనీ, ఉచిత సౌకర్యాలేవీ ఇవ్వరాదనీ సూచించారు. కాబినెట్‌మంత్రులకు హుందా భత్యాన్ని 500 నుంచి 300 కు తగ్గించాలన్నారు. మిగతా మంత్రులకు ఇది అసలు ఇవ్వరాదన్నారు. మంత్రులైనవారు కారు కొమక్కొవేందుకుగాను అడ్వాన్సుగా ఇచ్చే సొమ్ము 12 వేలకు మించకుండా పరిమితి పెట్టాలన్నారు.

విక్రయంపన్ను చట్టం పరిశీలనకు మహాసభ

మద్రాస్, డిసెంబరు 19: మద్రాస్ విక్రయంపన్ను చట్టము అమలునుగూర్చి చర్చించుటకు డిసెంబరు 27 న ఇక్కడ వర్తకులు, పారిశ్రామిక వేత్తల సమావేశము జరుగుతుందని దక్షిణ భారత వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ యం. వి. అరుణాచలం తెలియజేశారు. భారత వాణిజ్యమండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. పి. గోయంకా సమావేశాన్ని ప్రారంభిస్తారు. రెండురోజులపాటు జరిగే ఈ సమావేశానికి రాష్ట్రంలోని 42 వాణిజ్యమండలులు, వర్తకసంఘాల ప్రతినిధులు దాదాపు 500 మంది హాజరు అవుతారు.

* * *

మద్రాస్, డిసెంబరు 19: వర్తమాన ప్రణాళికాకాలంలో మరో 3 వేల టన్నుల పిల్లల ఆహారమును ఉత్పత్తిచేసే ఫాక్టరీలకు లైసెన్సులు ఇవ్వదలచినట్లు కేంద్ర పరిశ్రమలు భారీ ఇంజినీరింగ్ మంత్రి శ్రీ టి. యస్. సింగ్ నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు. ఇది తృతీయప్రణాళిక లక్ష్యము 6,500 టన్నులకు అదనముగా వుండగలదని ఆయన అన్నారు.

తృతీయప్రణాళిక లక్ష్యము ఆరువేలోల్లో నెరవేరగలదని పిల్లల ఆహారకర్మాగారం గిట్టుబాటుగా వుండాలంటే 3 వేల టన్నుల వుత్పత్తి ప్రమాణము వుండాలని శ్రీ సింగ్ చెప్పారు.

సమష్టికృషి ద్వారా సంపన్నత సాధించాలి

వర్తకులు, ప్రభుత్వాలమధ్య సహకారానికి శ్రీ జి. డి. బిర్లా సలహా

మద్రాస్, డిశంబరు 19: నేడు ఉత్పత్తిలో సంక్షోభం, దేశంలో అసాధారణ, అసాధ్యపరిస్థితి ఏర్పడివుందని నేడు ఇక్కడ శ్రీ జి. డి. బిర్లా చెప్పారు. అయితే ఇది వర్తకులు, రాజకీయవేత్తలు కీచులాడుకోవలసిన సమయం గాదనీ, ఉభయులు దేశసుస్థిరతకు, అభివృద్ధికి మంచిపని చేశారనీ ఆయన అన్నారు.

తమ గౌరవార్థం ఉడ్‌లాండ్సులో ఆతిథ్యసంఘం ఏర్పాటుచేసిన విందు సమావేశములో మాట్లాడుతూ శ్రీ బిర్లా ఇట్లా చెప్పారు: "భారతదేశములో ఆత్మవిశ్వాసము చెదరలేదు. ధృతిపోలేదు. వుత్పత్తి స్థంభించిపోయింది. వర్తకులు ప్రభుత్వాలను, ప్రభుత్వాలు వర్తకులను నిందించుటద్వారా ఈ సమస్య పరిష్కారముగాదు. ఎన్ని చిక్కులు వున్నా పెట్టుబడిదారులు వుత్పత్తిని అధికము చేయాలి. వన్నులు దేశాభివృద్ధికి అవరోధముగావుంటే పర్దుబాటు చేసుకోవచ్చును. కాంగ్రెసు కానీ, స్వతంత్రతగానీ, మరేప్రభుత్వమైనాసరే మనసంపన్నతకోసము కృషిచేయకపోతే ఈ దేశంలో నిలబడజాలదు.

వస్తుత ప్రభుత్వమువారు ఈ విషయాన్ని గమనించారు. వివిధ సమస్యలను ప్రధానమంత్రి ఆచరణసాధ్యమైన దృక్పథముతో చూస్తున్నారు. ఢిల్లీలో పిడివాదులు ఎవరూలేరు. వర్తకులు ప్రభుత్వముగూర్చి గాక ప్రభుత్వముతో మాట్లాడాలి. జీవన ప్రమాణమును పెంపొందించుటకు సమష్టిగా కృషిచేయాలి.

ఉత్తర సరిహద్దులో చైనా తారాడుతున్నది. పాకిస్తాన్ విరోధభావములో వున్నది. ఈ సమయంలో వరస్పరవివాదము దేశములో అవ్యవస్థను కాంక్షించేవారికి కీలకముగా ఉపయోగించడము మనవో ప్రయోజనము ఏమీ వుండదు."

దక్షిణభారత వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ యం. వి. అరుణాచలం ప్రారంభములో శ్రీ బిర్లాకు స్వాగతమువెలుతూ ప్రభుత్వము వ్యాపారస్థులమధ్య అవిశ్వాసము ఏర్పడిందనీ, ఇటీవల ఈ అవిశ్వాసము ప్రజాసంక్షేమ సాధనకు అవరోధముగాకూడా పరిణమించిందనీ అన్నారు.

ఈ అభిప్రాయాన్ని కొంచెము అతిశయోక్తిగా వున్నదంటూ శ్రీ బిర్లా ఇలా చెప్పారు: "ఇది విశ్వాసలోపంవల్ల ఏర్పడిన సంక్షోభము గాదు. వుత్పత్తి సంక్షోభమిది. వ్యాపారములో నష్టంవస్తే భాగస్వాములు తగాదాలాడుకుంటారు. ఒకరి నొకరు నిందించుకుంటూ వుంటారు ఇందులో అసాధారణమేమీలేదు.

మద్రాస్ ప్రముఖ్యములో వర్తకులకు ఎక్కువగా చిక్కులే లేవని మండలి అధ్యక్షులు అన్నారు. అభిప్రాయభేదా లవేనానిని గోరంతలు కొండంతలుచేసి చెపుతున్నారు. అనేక క్లిష్టసమస్యలు వున్నమాట వాస్తవమే. ఇది విషమసమయంగా వుంది. భారత్ స్వరూపాన్ని ఒకసారిచూస్తే వివిధ రంగాలలో అభివృద్ధి సూచనలు కనిపిస్తాయి. అయినప్పటికీ వుత్పత్తి మాత్రం పెరగడంలేదు. ఈ విషయంలో అభిప్రాయ భేదం ఎవరికీలేదు. వుత్పత్తికి సంబంధించినంతవరకు పరిస్థితులు బాగాలేవని శ్రీ టి. టి. కృష్ణమాచారికూడా అంగీకరించారు. ఆహారం విషయంలో నిర్వహించలేక పోతున్నారు. వణాళిక అనుమానములో పడింది. పరిస్థితి చక్కబడాలంటే శ్రీ వెంకట్రామన్ చెప్పినట్లు ఒక సమష్టి లక్ష్యము వుండాలి. శ్రీ నెహ్రూ అన్నట్లు "ఆందోళనపేకుండా ప్రజాస్వామ్యంలో ఏదీ జరుగలేదు" ఈ నినాదము సర్వకాలానికి వర్తిస్తుంది.

చైనా అణుబాంబు పరీక్షించినందుకు పాకిస్తాన్ సంతోషిస్తోంది. ఒక పార్టీ దేశములో సంక్షోభముకోసము వేచివున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. పరిపాలనను కైవశము చేసుకోవేందుకు కాసుకు కూర్చున్నదా పార్టీ.

వర్తకులోకము దేశముయొక్క క్లిష్ట పరిస్థితిని గమనించాలి. ప్రభుత్వముతోసహా అందరు ఈ పరిస్థితిని కలతచెంది వున్నారు. లక్ష్యము తెల్పుకుంటే ప్రభుత్వము వర్తకులు కలిసి సమస్యలను పరిష్కరించుకోవచ్చును. వర్తకులు ఉత్తరోగా సహనము కోల్పోకూడదు బెదిరిపోకూడదు.

ఈజిప్టునుంచి జపాన్‌వరకు మధ్యవున్న దేశాలలో ఏ దేశము లోనూ భారతదేశములో వున్నంత శాంతి సుస్థిరతలేదు. అందుకు ప్రభుత్వము చేస్తున్న పనిని విస్మరించరాదు.

వివిధ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వము ఎంతో ఆదుర్దాగావుంది. పెట్టుబడిదార్లకు ఆపేక్ష సంస్థలద్వారా సహాయం సమకూరుస్తున్నారు. అయినా పెట్టుబడి రావడములేదు.

కొరత ఒక పెద్ద అరిష్టముగావుంది. కొరత వలితముగా కంట్రోళ్ళు, నిర్బంధాలు పుట్టాయి. వుత్పత్తి అధికము కావాలి. కొరత సమస్య అన్నా, భద్రతా సమస్య అన్నా రెండూ ఒక్కటే.

ప్రభుత్వము పెట్టుబడి నిర్మాణము సమస్యనుపరిశీలించగలదని ఆశిస్తున్నాను. వన్నుల విషయంలోవర్తకులమెరను ప్రభుత్వదుశ్చర్యకు వికసపోవచ్చును. వర్తకులు కొంత సహనముతో వుండాలి. వన్నులే ప్రధానసమస్య అయితే వరి స్కరించకతప్పదు. అవిషయం ప్రభుత్వానికి కూడా తెలుసు. నేడు ఢిల్లీలో పిడివాదులెవరూలేరు.

వర్తకులుకూడా నిరంతరము ఏర్యాదులు చేస్తూ ఉండకూడదు. శాసనాలు చేయడము ప్రభుత్వ లక్షణము. ఎన్నివున్నా ఉత్పత్తిని పెంచి పురోభివృద్ధికి కృషిచేయడము వర్తకుల విధి."

పరిశ్రమలమంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, అంతకుపూర్వము మాట్లాడుతూ పరిశ్రమ, ప్రభుత్వముమధ్య సంఘర్షణ, స్పర్థకు అవకాశము లేదన్నారు.

కొన్ని సమస్యల పరిష్కార సందర్భమున అభిప్రాయభేదాలు వుండవచ్చని అయితే లక్ష్యము ఉభయులదీ ఏకటేనని, ఈ అభిప్రాయభేదాలను ఇటీవల దేశములో జరిగిన అభివృద్ధికి సూచికగా తాము భావిస్తున్నామని శ్రీ వెంకట్రామన్ అన్నారు.

శ్రీ యం. వి. అరుణాచలం అర్థిదాభివృద్ధి విషయంలో ప్రభుత్వము సరళమైన ఆచరణసాధ్యమైన పద్ధతులను అనుసరించాలని అన్నారు. రాజకీయదృష్టితో ఆర్థిక విధానాలను రూపొందించుటవలన ఈ చిక్కులు వస్తున్నాయని ఆయన చెప్పారు.

ఆంధ్ర వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ పి. బ్రహ్మయ్య వందనసమర్పణ చేశారు.

జి. డి. బిర్లా త్యాగరాయనగర్‌లోనిధర్కార్ బాబా విద్యాలయాన్ని సందర్శించారు.

ఈ విద్యాలయం 1933 లో శ్రీ బిర్లా అధ్యక్షులుగాను శ్రీ ధర్కర్‌బాబా కార్యదర్శిగాను మహాత్మాగాంధీ స్థాపించారు. ఈ పాఠశాలలో హరిజన విద్యార్థులకు వృత్తులలో శిక్షణ ఇస్తూవుంటారు. విద్యాలయం కార్యదర్శి శ్రీ యల్. యస్. గోపాలస్వామి శ్రీ బిర్లాకు స్వాగతము చెప్పారు. కమిటీ సభ్యుడు శ్రీ సి. ఆర్. నరసింహన్ బిర్లాను పుష్పమాలాలంకృతుల చేశారు.

మధ్యాహ్నం శ్రీబిర్లా ఒబ్బేరీలోని దయా సదన్‌ను సందర్శించారు.

అమెరికాలో విద్యావిధానం

జార్జిన్ వాల్టర్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిశంబరు 17: అమెరికాలో విద్యారంగం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోనే ఉన్నదనే, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పోత్యం ఏమీ చెసికోదని స్థానిక రోటరీక్లబ్ సమావేశంలో ఇటీవల మాట్లాడుతూ అమెరికా అధ్యాపకురాలు మిస్. జార్జిన్ వాల్టర్ చెప్పారు. ఈమె అమెరికా శాంతి బృందం తరఫున ఇక్కడి బిషప్ జరియా బాలికోన్నత పాఠశాలో ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు. ఈమె 1963 లో ఈ పట్టణం వచ్చారు. రెండేళ్లపాటు ఉంటారు. శ్రీ జి. ఎస్. రాజు ఈమెను పరిచయం చేశారు.

ఇటీవల ఈమె క్లబ్‌లో అమెరికా విద్యావిధానాన్ని గురించి మాట్లాడారు. సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. గోపాల్ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ మాళ్ళాప్రగ్గ నివేదికను సమర్పించారు.

మిస్. వాల్టర్ మాట్లాడుతూ ఈ క్రింది విషయాలు చెప్పారు. "అమెరికాలో పిల్లలు ఆరవఏట మొదటి గ్రేడ్‌లో చేరతారు. విద్యారులు 8 వ ఏడు వచ్చేవరకు ఆటలాడుకోవడం నిర్బంధం ఉంది. విద్యారులు పదో సరిమితినిబట్టి ఈ నిర్బంధాలలో మార్పులు వస్తాయి. అక్కడ విద్య సంవత్సరం సెప్టెంబరునుంచి జూన్‌వరకు 9 నెలలు.

"సుమారు ప్రతి 15 వేల జనాభాకు ఆ దేశంలో ఒక పబ్లిక్ స్కూల్ ఉంది. ఇవేకాక ప్రయివేటు పాఠశాలలు కూడా ఉన్నాయి. ఒక్కొక్క హైస్కూలులో 600 మందివరకు విద్యార్థులు ఉంటారు. అక్కడ పాఠశాల సంవత్సరానికి 180 రోజులు పని చేస్తుంది."

భారత, అమెరికా దేశాలలోని విద్యా విధానాలను పోలుస్తూ మనమే ఇలా అన్నారు. అమెరికాలో నిర్బంధాత్మక కన్నా తక్కువ. అక్కడ విద్యార్థుల పరిస్థితులు పాఠశాలకు, ఇతర కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తారు.

హైస్కూళ్లలో ఇక్కడ మాదిరిగా ఒక పద్ధతిలో విద్యార్థి తప్పితే, అన్ని సబ్జక్టులకూ మరల పరీక్ష రాయనక్కరలేదు. తప్పిన విషయంలో క్రమంగా ఉత్తీర్ణుడయితే చాలు.

పాటశాలలో పెట్టే పరీక్ష (టెస్ట్) లకు జవాబులను అక్కడ వెడి వెడి కాగితాలపై రాయిస్తారు. దాని ఈ విషయంలో భారతదేశంలోని పద్ధతే బాగుంది. ఇక్కడ ఈ జవాబులను పోట్ పుస్తకాలలో వ్రాయిస్తారు.

అమెరికాలో తరగతి గదిలోనికి అధ్యాపకులు రాగానే విద్యార్థులు గౌరవసూచకంగా నిలబడడంలేదు. అడిగిన ప్రశ్నలకు నిలుచుండి జవాబులు ఇవ్వడంలేదు. ఈ విషయంలో కూడా భారత సంప్రదాయాలే బాగున్నాయి."

అమెరికాలో ఉద్యోగులు ప్రయివేట్లు చెప్పరంటూ, "ఈ దేశంలో ఈ అలవాటు చాలా హాస్యాస్పదంగా వుంది. కాని మా దేశంలో ఈ పద్ధతేలేదు. తరగతులలో పాటాలు చెప్పడం పూర్తయిపోయినప్పటికీ, అధ్యాపకులు తరగతుల గదులలోనే ఉంటారు. ఆ సమయంలో విద్యార్థులు తమకెగ సందేహాలను నివృత్తి చేసికోవచ్చు. అంతేకాని ఇక్కడి మాదిరిగా ప్రయివేట్ చెప్పడం అనే ప్రసక్తేలేదు.

10 వేల విశ్వవిద్యాలయాలు

"అమెరికాలో ఎనిమిది వేల విశ్వ విద్యాలయాలున్నాయి. వీటిలో విద్యార్థులు చేరి, తమకు ఇష్టమైన విషయాలలో ప్రావీణ్యత సంపాదిస్తారు. ఒక రాష్ట్రంలోనివారు ఆ రాష్ట్రంలోని విశ్వ విద్యాలయంలో చేరలేనందున చేరవచ్చు. ఇతర రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాలలో చేరినవన్నా మాత్రం పరీక్ష ఉంటుంది.

"అక్కడి విద్యారంగంలో రాజకీయ వాయకుల పోత్యం ఎంతమాత్రం ఉండదు. హైస్కూళ్లలోను, కళాశాలలోను విద్యార్థులను భావి పౌరులుగా తయారు చెయడంలో విద్యార్థి ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తారు."

(శ్రీ పి. ఏరువ్వలను కునూర్తి జ్ఞానేశ్వరం నలుగురు బీద విద్యార్థులకు పాలిచారు. వీరి వంతున ఇస్తున్నట్లు వెల్లడించినారు. శ్రీ శ్రీనివాసన్ వందన సమర్పణ చేశారు.)

క్రీడారంగం

2 వ టెస్టులో జైసింహ బోర్డేల సెంచరీలు

హనుమంతకు కొద్దిలో తప్పినప్రమాదం: లంచికి ఆరు వికెట్లకు 505 తో ప్రకటన

హైదరాబాద్, డిశం 20: సింహళంతో నిన్న యిక్కడ ప్రారంభమైన రెండవ టెస్టులో భారత దేశంతన మొదటి ఇన్నింగ్స్‌లో నేడు లంచి విరామ సమయానికి ఆరు వికెట్లకు 505 పరుగులు చేసి డిక్లేరుచేశారు.

జైసింహ, బోర్డే, సెంచరీలు సాధించగా హనుమంత్‌సింగ్‌కు రెండు పరుగులతో తప్పిపోయింది.

హనుమంత్, బెంగుళూర్ టెస్టులో అజేయమైన సెంచరీ సాధించిఉన్నారు.

ఫతేమైదాన్ స్టేడియంవద్ద జరుగుతున్న యీ రెండవ అనధికార టెస్టులో భారతదేశం నిన్న ఆట ఆరుకు వాలుగు వికెట్లకు 366 పరుగులు చేసిఉన్నారు.

లంచి స్కోరు

భారత్ మొదటి ఇన్నింగ్స్:	
ఎం. ఎల్. జైసింహ	131
పి. సి. పొద్దార్	33
అబ్బాస్ అలీబేగ్	13
వి. సుబ్రహ్మణ్యం	42
సి. జి. బోర్డే	138
హనుమంత్ సింగ్	98
వటాడి నవాబు (బాటు చేస్తున్నారు)	17
ఆర్. ఎ. సుర్తి బాటు చేస్తున్నారు	13
ఎక్ స్ట్రాలు	20
మొత్తం ఆరు వికెట్లకు (లంచి సమయానికి)	505.

వికెట్లు నష్టమైనవరకు:
1/115, 2/174,3/196, 4/273 5/470, 6/480.

బౌలింగ్ వివరాలు:

వీరెజ్	20-3-70-1,
జైసింహ	14-1-49-0,
చన్ముగమ్	19-0-75-1,
వాలాకాటా	38-8-115-2
షర్డ్	28-4-92-1,
టిప్పేరా	23-4-84-1.

ఫ్రాన్స్‌పై భారత్ ఘన విజయం

మొదటి హాకీటెస్టు

బొంబాయి డిశంబరు 19: ఇక్కడి జి. సి. హెచ్. ఏ. స్టేడియంవద్ద నేడు జరిగిన మొదటి హాకీటెస్టులో ఒలింపిక్ హాకీ ఛాంపియన్లు అయిన భారతజట్టు ఫ్రాన్స్‌ను, 5-1, గోలులతో ఓడించింది. విరామ సమయానికి భారత్, 3-0 గోలులతో అగ్రగామిగా ఉంది.

భారత్ తరఫున, ఇనామ్ ఉర్-రెహ్మాన్ (2), ధరమ్ సింగ్, హరిపాల్, పీటర్, చెరి ఒక గోలు సాధించారు.

ఫ్రాన్స్ తరఫున లింగర్ ఫాకల్: ఆ ఒక్క గోలూ చేశారు.

క్రికెట్ టెస్టుచూస్తూ రోడ్డు రవాణా ఉద్యోగి మృతి

హైదరాబాద్, డిశంబరు 19: భారత, సింహళ దేశాలమధ్య జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టును తిలకిస్తూ, రోడ్ రవాణా కార్పొరేషన్‌కు చెందిన క్రీడావిభాగం ఉద్యోగి శ్రీ కాజమ్ హుస్సేన్ గుండెపోటులో మరణించారు. ఆయనవయస్సు 42 సంవత్సరాలు.

విరామ సమయంలో టీ త్రాగిన తరువాత 'ప్లాట్‌ఫారం'మీదికి ఎక్కుతూ ఆయన కుప్పకూటిపోయారు.

(వక్కొనేకున్న డా. ఏ. మన్నన్, డా. హరి

ఏసుపాదంకు ఛాంపియన్‌షిప్

తూర్పుకృష్ణా సెకండరీ పాఠశాలల వార్షిక క్రీడోత్సవాలు

బందరు, డిశంబరు 14: తూర్పు కృష్ణా జిల్లా సెకండరీ పాఠశాలల వార్షిక పోటీలు దివి తాలూకా నాగాయిలంక గ్రామంలో విన్న ఆఖరైనాయి.

బాలుర సీనియర్లలో యం. ఏసుపాదం (నాగాయిలంక), జూనియర్సులో పి. లక్ష్మీనారాయణ (ఎలమర్రు), బాలికలలో (సీనియర్సు) సిహెచ్. అమ్మాజీ, జూనియర్సులో సిహెచ్. పద్మావతి (ఎలమర్రు) కి యీ ఏడాది ఛాంపియన్‌షిప్పులు లభించాయి.

ఫలితాలు: (సీనియర్సు) 100 మీ. హర్డిల్స్ 1. యం. ఏసుపాదం, 2. జి. భాస్కరరావు, 100 మీ. డాష్: 1. యం. ఏసుదాసు, 2. సిహెచ్. కోటేశ్వరరావు. 200 మీ. రేస్: 1. యం. ఏసుదాసు, 2. పి. భాస్కరరావు. 400 మీ. రేస్: 1. పి. భాస్కరరావు, 2. ఎ. విక్టర్ బాబూరావు, 800 మీ. రేస్: 1. ఎ. విక్టర్ బాబూరావు, 2. పి. భాస్కరరావు. బ్రాడ్‌జంప్: 1. పి. నోబుల్, 2. పి. ధనంజయరావు. హై స్టెప్ అండ్ జంపు: 1. యం. చంద్రబోస్, 2. పి. నోబుల్, పోల్ వాల్ట్: 1. ఎ. కృష్ణరాజు. 2. పి. ధనంజయరావు. షాట్‌పుట్: 1. బి. బసవపున్నయ్య, 2. ఎ. జర్విల్.

డిస్క్: 1. పి. వెంకటేశ్వరరావు, 2. బి. బసవపున్నయ్య, జావెలిన్: 1 బి. బసవపున్నయ్య, 2 పి. వెంకటేశ్వరరావు, హైజంపు: 1 పి. హెచ్. పున్నయ్య, 2 పి. వెంకటేశ్వరరావు. 2 కె. కాళహస్తి, 4×100 మీ. రిలే: 1 నోబుల్ హైస్కూల్ (బందరు) 2 జి. వి. హైస్కూల్ (కైలాయిరు).

జూనియర్సు: 4×100 మీ. రిలే: 1 జె. హెచ్. హైస్కూల్ (బందరు), 2 ఎలమర్రు. జి. వి. హైస్కూల్, 100 మీ డాష్: 1 పి. లక్ష్మీనారాయణ, 2 ఆర్.మహేశ్వరరావు (బాడ్ జంపు: 1 మహమ్మద్ అజీజుల్లా, 2 పి. లక్ష్మీనారాయణ. హైజంపు: 1 మహమ్మద్ అజీజుల్లా, 2 జయ్ పూర్ణచంద్రరావు, షాట్‌పుట్: 1 పి. బాస్కరరావు, 2 మహమ్మద్ అజీజుల్లా.

బాలికలు: 75 గజాడాష్: 1.సిహెచ్. అమ్మాజీ, 2. జి. రత్నకుమారి 75 గ. స్కిప్పింగ్ 1 పి హెచ్. అమ్మాజీ, 2 జి. కాత్యాయని, బ్రాడ్ జంపు: 1 జుల్. కాత్యాయని, 2 జి. జుకనమ్మాజీ, బాల్ త్రో: 1 జి. మహేశ్వరి. 2 కె. వి. కళ్యాణి. 4×50 మీ రిలే: 1 ఎలమర్రు, 2 గుండ్లపల్లి పాఠశాలలు.

##

వేములకోట పెద్ద చెఱువుకు కాల్వ

మంత్రి శ్రీ ఏ. సి. చే శంకుస్థాపన

మార్కాపురం, డిశంబరు 16: మార్కాపురం తాలూకా వేములకోట గ్రామం పెద్ద చెరువుకు గుండ్లకమ్మనది నీటిని సరఫరా చేసేందు కుద్దేశించబడిన కాల్వకు మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు.

ఈ కాల్వద్వారా పై చెరువుకు ఉదనంగా వచ్చే నీటివలన సదరు చెరువుక్రింద ప్రస్తుతమున్న 416 ఎకరములతో సహా మొత్తం 766 ఎకరముల ఆయకట్టు కాగలదు.

ఈ కాల్వ పథకానికి మొత్తం రు 415187లు ఖర్చు కాగలదని, యీ పథకమువల్ల పెట్టుబడి ఖర్చుపై 1 61 శాతము ఆదాయము రాగలదని అంచనా వేయబడినది.

మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డికి మార్కాపురం సమితి అధ్యక్షుడు, నేలమంది రైతులు మన స్వాగతమిచ్చి, ఊరేగింపుగా తోడ్కొని వెళ్ళారు. ప్రధానఖంజనీరు శ్రీ మల్లారెడ్డి పై పథకమును వివరించారు. శ్రీ జంకె రామిరెడ్డి వందనసమర్పణ చేశారు.

మంత్రికి విజ్ఞప్తి

మార్కాపురం తాలూకా కాంగ్రెసు సంఘం వారు, తాలూకారైతులు క్రింది విధంగా కోరుతూ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డికి వినతిపత్రమును సమర్పించారు,

"మార్కాపురం చెరువును శాశ్వతముగా పి. డబ్ల్యు. డి. అజమాయిషీలో ఉంచుకొని, నష్టమొస్తే నష్టకరంగా నుండేట్లు చేయాలి. తాలూకాలోని పెద్ద చెరువు, బద్వేడుచెరువు, త్రిపురాంతకం, ఎర్రగొండపాలెం చెర్వుల నీటివరువులు చక్కబరచుట అవశ్యము. బోడిరెడ్డి చెరువుకు తీగలేరు నీటివరువు వేర్పరచాలి. కొలుకుల చెరువును పునరుద్ధరించాలి. వరికిశిలవలు జరిగి, అంచనాలుకూడా పూర్తి చేయబడిన కోటకట్టుచెర్వు, గండిచెలుపు, బొమ్మలాపురం వెంకటరెడ్డికుంట వగైరా చెరువులకు తగిన నిధులను వెంటనే మంజూరు చేయించి, యీ ప్రాంతములో క్షామమును తొలగించవలెనని ప్రార్థన. బద్వేడుచెర్వు తీగలేరు ఆనకట్టల ద్వారా పెద్దారివీడు, దేవరాజగట్టు యిడుపూరు చెరువులకు నష్టమొచ్చినవి తీయించిన మమూరు 3 వేల ఎకరములు సాగు కాగలదు.

ఎర్రగొండపాలెం, దోర్నాల, త్రిపురాంతకం, దూపాడు ఫిర్కాలకు విద్యుత్ సప్లయ్‌చేసిన సుమారు 3 వేల మోటబావులు పేద్దముసకు దోహదములగును.

దొనకొండ — మార్కాపురంనకు; గజ్జలకొండ — మార్కాపురంనకు; కొచ్చెర్లకోట, మార్కాపురంమీదుగా దొనకొండ-తర్లుపాడునకు రోడ్లపొకర్యం కల్పించాలి."

ఆంధ్ర విశ్వవిద్యాలయం 38 వ స్నాతకోత్సవ సందర్భంగా తీసిన చిత్రం.

అఖిలభారతపారిశ్రామిక ప్రదర్శనం

జనవరిలో రజతోత్సవం

హైదరాబాద్, డిసెంబరు 14: 1965 జనవరిలో అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము రజతోత్సవము జరుపుకుంటున్నది. దేశ ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధిని సూచించే 1400 శాలల నిర్మాణము జరుగుతోంది. ప్రదర్శనము ప్రారంభము గానున్న జనవరి 1 తేదీని నగరవాసులకు సాధారణముగా ఒక పండుగలా భావించడము మామూలు.

ప్రదర్శనశాల నిర్మాణములో హైదరాబాదు అంతా హడావిడిగా ఉంది. కేంద్ర శైత్యతో సహా కేంద్ర ప్రభుత్వ శాఖలు ప్రదర్శనములో పాల్గొంటాయి. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శాఖలకు ప్రదర్శన శాలలను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము అనుమతి ఇచ్చింది. ఇవిగాక నైజాం షుగర్ ఫ్యాక్టరీ కొయిలాండల్ ఫర్టిలైజర్సు, ఇతర పారిశ్రామిక సంస్థలు తమ ప్రదర్శన శాలలను ఏర్పాటు చేస్తున్నారు. మిత్ర దేశాలలో ఒకటైన యూగోస్లావియా తమ పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధిని ప్రదర్శించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రదర్శనము కాలములో అయిదు రోజులను స్త్రీల నిమిత్తము ప్రత్యేకించారు.

కల్యాణి రిజర్వాయర్ పథకం అమలు

మంత్రి శ్రీ ఆలపాటి సలహా: మునిసిపాలిటీకి ఇచ్చే అప్పుకు ప్రభుత్వం పూచీపడుతుందని హామీ

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, డిసెంబర్ 19: ఆఖరుకు తిరుమలలో నీటి ఎద్దడినికూడా తట్టుకోగల పథకం వేరేలేదని, గనుక "కల్యాణి రిజర్వాయర్" పథకమును తిరుపతి దేవస్థానం, పురపాలక సంఘం, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయములవారు కలిసి అమలు జరుపుటకు పూనుకోవాలని దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య సలహాయిచ్చారు.

తిరుపతి పురపాలక సంఘానికి దేవస్థానం వారు అప్పుగా డబ్బుయిస్తే ఆ డబ్బుకు రాష్ట్రప్రభుత్వము పూచీపడుతుందని, గనుక దేవస్థానం ధర్మకర్తల బోర్డుచే అందుకుగాను ఒక తీర్మానం చేయించామనికూడా మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య దేవస్థానం వారికి సలహా యిచ్చారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య గత మంగళవారం రాత్రి తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ బి. నరసింగరావు, పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పి. యస్. గురువారెడ్డి, జిల్లాకలెక్టరు శ్రీ టి. లక్ష్మారెడ్డి, తదితర అధికార, అధికారులను కలుసుకొని "కల్యాణి రిజర్వాయరు" స్కీమును అమలుపరచుటలో నున్న ఆటంకములను తొలగించి, శీఘ్రగతిని అమలుజరుపు విషయములు చర్చించారు.

175 లక్షలు ఖర్చుకాగల, రాబోవు 50 సంవత్సరములు వరకు అవసరములకు తట్టుకోగల యీ మంచినీటి సరఫరా పథకమునకు దేవస్థానం రు 90 లక్షలు, మునిసిపాలిటీ రు. 60 లక్షలు, వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రు. 25 లక్షలు భరించవలసియున్నది. దేవస్థానంవారు అందుకు అంగీకరించారు. కాని మునిసిపాలిటీకి డబ్బులేదు. దేవస్థానమువారు ఎడ్డిలేని అప్పుగా రు 40 లక్షలు యిస్తే, 40 సంవత్సరములలో 40 వఫాలుగా చెల్లించుతామన్నారు. యూనివర్శిటీ వాటాకు యేటా గ్రాంటు లభిస్తుంది. ఇది పరిచవర్ష ప్రణాళిక.

దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యులు మునిసిపాలిటీ కోర్కెను నిరాకరించారు. ఈ పరిస్థితిపై చర్చించుటకు మంత్రిగారు అందరినీ సమావేశపరచి, యీ స్కీము తప్ప మరొక గత్యంతరం లేదని, ఆఖరుకు తిరుమలలోని నీటియెద్దడిని కూడా తట్టుకోగల పథకం వేరులేదని, కాబట్టి దీన్నిజారవిడువక అంతా కలసి యీ పథకమును అమలు జరుపుటకు పూనుకోవాలని సలహా యిచ్చారు.

దేవస్థానం అప్పుగా మునిసిపాలిటీకి యిచ్చు డబ్బుకు రాష్ట్రప్రభుత్వం పూచీపడుతుందని, కాబట్టి ఈ విషయాన్ని బోర్డుముందు పెట్టి అప్పుయిచ్చుటకు తీర్మానం చేయమని దేవస్థానం వారికి సలహాయిచ్చారు. ఇందులో మరొక చిక్కుకూడా వున్నది. ఈ స్కీమును ప్రారంభములో "వ్యవసాయ మంచినీటి సరఫరా 'స్కీము'గా రూపొందించి పంపారు. రాష్ట్రప్రభుత్వము దీనిని కేవలం వ్యవసాయ ప్రాజెక్టుగానే కేంద్రప్రభుత్వమునకు సిఫార్సు చేసింది. అవిధంగా అంగీకరింపబడింది. ఇప్పుడు సదరు స్కీమును తిరుగ కేవలం మంచినీటి సరఫరా పథకంక్రింది అనుమతి పొందాల్సి వుంది.

తిరుపతిపట్టణ ప్రముఖులబట్టి, యాత్రికుల అవసరమునుబట్టి కేంద్రప్రభుత్వం తప్పక యీ మార్పును అనుమతి యిస్తుందని అందరి అభిప్రాయం.

నగరాభివృద్ధి మండలి

తిరుపతి టవున్‌కు "సిటీ డెవలప్‌మెంటు ట్రస్టు" అంటూ ఒక సంస్థను త్వరలోనే ప్రభుత్వం యేర్పాటుచేయనున్నదని మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య యిక్కడ వెల్లడించారు. సదరుసంస్థకు ప్రభుత్వ గ్రాంటు యివ్వబడుతవని కేంద్ర ప్రభుత్వమునుండి కూడా గ్రాంటు లభించగలవని, మరియు తిరుపతిదేవస్థానం యేటా యిచ్చు రు 175 వేలుచేర్చి మొత్తం అంతా తిరుపతి నగరాభివృద్ధికి ఉపయోగింపబడుతుందని కూడా మంత్రి తెలిపారు.

తిరుపతివంటి ప్రధానపట్టణమును పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా సర్వసదుపాయములతో నుంచవలసిన అవసరమున్నదని, సిమెంటు రోడ్లు, నమ్మదగిన మంచినీటి సరఫరా, చక్కని విద్యుద్దీపములు మొదలగు వసతులతోపాటు చక్కని పార్కులు మొదలగునవి నిర్మించి లోజావచ్చే వేలాదియాత్రికులకు, విదేశీయులకు, యితరులకు ఆకర్షణీయంగాను, అన్నివసతులతోను తులతూగునట్లు చేయు ప్రయత్నములో రాష్ట్రప్రభుత్వము, తిరుపతి మునిసిపాలిటీ, తిరుపతి దేవస్థానము కలసి కేంద్రప్రభుత్వ సహాయ సహకారములుకూడా పొంది అభివృద్ధిచేయు సంకల్పముతోనే యీ "నగరాభివృద్ధి మండలి"ని యేర్పాటుచేస్తున్నామని మంత్రిగారన్నారు. మామూలుగా మునిసిపాలిటీకి వచ్చే ప్రభుత్వగ్రాంటు వస్తూనే వుంటాయని మునిసిపాలిటీ తమ మామూలు బాధ్యతలు నిర్వహిస్తూనేవుంటుందని, దానికి యిది ప్రత్యామ్నాయం కాదని మంత్రి తెలిపారు. ఈ నగరాభివృద్ధిమండలి"ని జిల్లాకలెక్టరు, తిరుపతి దేవస్థానం ప్రతినిధి, మునిసిపల్ ప్రతినిధి, టవున్‌లోని కొందరు ప్రముఖులతో మాత్రమే యేర్పాటుచేస్తామని, కాని రాజకీయవాదులను మాత్రం అందులో చేయమని మంత్రిగారు చెప్పారు.

కన్యకాపరమేశ్వర ఆలయంలో చోరి

600 తులాల వెండి సామగ్రి గల్లంతు

ప్రొద్దుటూరు, డిశంబర్ 19: స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయములో ఒక భాగమందున్న 'సీతారాముల'. 'శివా'లయములలోని మకరతోరణము, కవచములు మొదలయిన 600 తులాల వెండిసామగ్రిని దొంగలు ఎత్తుకపోయినట్లు తెలుస్తున్నది.

ఈనెల 15 వ తేదీ రాత్రి యీ దొంగతనము జరిగినట్లు తెలుస్తున్నది. 16 వ తేదీ ఉదయం ఆలయము తెరచినాడగా పై వెండి సామగ్రి కనిపించలేదని, ఆలయం వెనుకవైపు వున్న వాకిలి మార్గము తీయబడి వుండినదని తెలుస్తున్నది.

ఈ దొంగతనం విషయమై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి.)

కోయంబత్తూరు, డిశంబరు 19: కొండాపాలయం శరణార్థుల శిబిరంవద్ద జరిగిన కాల్పుల్లో మరణించినవ్యక్తి భార్యకు సాధ్యమైనంతత్వరలో సహాయం యిచ్చేవిషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని మద్రాసు అంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ పి. కక్కన్ వేడుకుంటూ హామీయిచ్చారు.

వాడపాలెంవద్దనుండి పాటేరు వరకు కరకట్ట

ఉప్పెన, వరదనిరోధానికి: పథకం అమలు మంజూరుకై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 20: ప్రస్తుతము వాడపాలెం దగ్గరవున్న కృష్ణానది వరద కరకట్టను బందరు తాలూకా పాటేరు దగ్గరున్న గుండేరు వరద కరకట్టతో కలుపుతూ ఒక కరకట్ట నిర్మాణ కార్యక్రమం అమలును మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, కృష్ణాజిల్లా పరిషత్‌ఉపాధ్యక్షుడు శ్రీ మండలి వెంకట కృష్ణారావు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు.

అందులో ఇలావుంది: "కృష్ణానదికి పెద్దగా వరదలు వచ్చినప్పుడు కృష్ణాజిల్లా దిని, బందరు తాలూకాలోని వాడపాలెం, యాదర, వాడగొయ్య, కోవ, తుమ్మలపాలెం, పాటేరు మొదలయిన గ్రామాల తాలూకు సారవంతమైన పొలాల్లోకి వరదనీళ్లువచ్చి, ప్రతివీటా పెద్ద ఎత్తున పంటలు నష్టమవుతున్నవి.

ఎండాకాలంలోకూడా సముద్రంలో ఉప్పెన వచ్చినప్పుడు సముద్రం నీళ్ల వల్లవు ప్రాంతపు పొలాల్లోకి వచ్చివడుతూ వున్నందున సారవంతమైన భూములు చవిటి భూములవుతున్నాయి. గనుక సముద్రపు ఉప్పెన, కృష్ణానది వరదనీళ్లువచ్చి పడకుండా చూచే నిమిత్తము—ప్రస్తుతము వాడపాలెందగ్గరవున్న కృష్ణానది వరదకరకట్ట (55/4 మైలు)ను పాటేరుదగ్గరున్న గుండేరు వరద కరకట్టతో కలుపుతూ ఒక కరకట్టను నిర్మించాలి. ప్రత్యేకంగా గుండేరు డ్రెయినేజి పథకంక్రింద ఈ కరకట్టను నిర్మించాలని ప్రతిపాదించబడినది.

ఈ పథకంవల్ల ప్రయోజనాలు: 20 వేల ఎకరాలకు ప్రతివీటా సంభవిస్తున్న వరదల వల్ల కలిగే నష్టము తప్పుతుంది. సముద్రపు ఉప్పెనమండికూడా రక్షణ ఏర్పడుతుంది. పై గ్రామాలకుచెందిన నిరుపయోగంగావున్న 14 వేల ఎకరాలభూమికి నీటిసారుదల వసతి కల్పించవచ్చు. ఇందుకు 9 వ కాల్వను, దాని పిల్లకాల్వలను పొడిగించాలి. కిస్తు రెమిషన్లు తగ్గించబడుతవి. ఈ పథకం పూర్తయినతరువాత ప్రభుత్వానికి ప్రతిసంవత్సరము అదనంగా రు 2 లక్షలు ఆదాయము వస్తుంది. గనుక ఇది చాలాప్రతిఫలదాయకమైన పథకం."

పై పథకాన్ని వెంటనే మంజూరుచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి శ్రీ కృష్ణారావు విజ్ఞప్తి చేశారు.

పాత మేనేజింగ్ కమిటీ తప్పులకు కొత్తకమిటీరద్దు

రిజిస్ట్రారు ఉత్తర్వు చెల్లదని హైకోర్టు తీర్పు

హైదరాబాద్, డిసెం 18: పాత మేనేజింగ్ కమిటీ చేసిన తప్పులకు తరువాత వచ్చేకమిటీని రద్దు చేయడానికి వీలు లేదని చిన్న హైకోర్టులో వరంగల్లు కార్మిక గృహనిర్మాణ సహకార సంఘం తరపున కార్యదర్శి శ్రీ పి. శంకరయ్య వేసిన రిట్‌లో న్యాయమూర్తి గోపాల కృష్ణనాయర్ తీర్పునిచ్చారు.

వాగ్మూలములో అర్జీదారుడు ఇలా తెలియజేశారు: "సొసైటీ 1959 లో రిజిస్టరు అయింది. ప్రారంభములో లేబరుకమిషనరు 8 గురు సభ్యులతో ఒక మేనేజింగ్ కమిటీని నియమించారు. ఆ కమిటీ మూడు సంవత్సరాలు పదవిలోవుంది. 1962 మే 29 న దాని స్థానే మరొక సంఘం ఎన్నుకోబడింది. పాత సంఘం సొసైటీ నిధులను చాలా దుర్వినియోగము చేసినట్లు కొత్తసంఘం గమనించి లెఖ్ఖలను ఆడిటు చేయించగా దుర్వినియోగము జరిగినట్లు రుజువు అయింది. నూతనకార్యనిర్వాహకులపైన అవసరమైన సివిల్ క్రిమినల్ చర్యతీసుకోబడింది. 1963 జూన్ 16 వ సర్వసభ్య సమావేశము ఈ మేనేజింగ్ కమిటీని ఎన్నుకున్నారు. తరువాత కొద్దికాలానికి ఆంధ్రప్రదేశ్ సహకారసంస్థల రిజిస్ట్రారు, పూర్వపు కార్యనిర్వాహకులు సొసైటీ ధనమును దుర్వినియోగముచేశారనే కారణముపైన ఒక సంవత్సరముపాటు రద్దుచేస్తూ చర్య తీసుకున్నారు."

నామినేటు చేయబడిన పూర్వపు కమిటీ చేసిన తప్పులకు ప్రస్తుతపు కమిటీకి బాధ్యులు చేయడానికి వీలులేదనీ అందువలన రిజిస్ట్రారు జారీచేసిన రద్దు పుత్తర్వు సమర్థనీయం గాదనీ అర్జీదారు వాదించారు.

అర్జీని ఆమోదిస్తూ హైదరాబాద్ సహకారసంఘాల చట్టము 47 క్షమక్రింద ఏకమిటీ తప్పుచేస్తే ఆ కమిటీని రద్దుచేయవలసివుందనీ, పూర్వపు కమిటీ ఇప్పటి కమిటీని శిక్షించడానికి వీలులేదనీ ఈ కేసులో తప్పులను పూర్వపు నామినేటెడ్‌కమిటీ హయాంలో జరిగినట్లు రుజువైనాయనిచెప్పి న్యాయమూర్తి సహకారసంస్థల రిజిస్ట్రారు పుత్తర్వును రద్దుచేసి రిట్‌దరఖాస్తును ఆమోదించారు.

అర్జీదార్లతరపున శ్రీయుతులు ఆదవి రామారావు, వి. నత్యనారాయణ, కె. నాగరాజారావు హాజరయ్యారు.

ఆంధ్రలో ధాన్యం మిగులు

ప్రభుత్వం అంచనా తప్పు: శ్రీ తెన్నేటి విమర్శ

రాజమండ్రి, డిశం 19: ఆంధ్రలో ఆదనంగా మిగిలే ధాన్యంగురించి కేంద్రప్రభుత్వం వేసిన అంచనాలు తప్పువి, అట్టిఅంచనాల ఆధారంగా మిగులుజిల్లాలనబడే జిల్లాలనుండి విపరీతంగా ఎగుమతులుచేసి, ఆ మిగులుజిల్లాల ప్రజలే బియ్యం దొరకక కటకటలాడే దుస్థితికి తీసుకవచ్చిందని శ్రీ తెన్నేటి విశ్వనాథం విమర్శించారు. మిగులు జిల్లాలలో కరువును సృష్టించడం అన్యాయమూ, శోచనీయము అన్నారు. కేరళకు కావలసిన ధాన్యంకంటే ఎక్కువ సంపినట్లున్నదని శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు. (స్వ. వి.)

చిత్తూరులో యాత్రికుల గృహానికి శంకుస్థాపన

చిత్తూరు, డిశంబరు 19: చిత్తూరు పట్టణంలో యాత్రికుల గృహానికి (టూరిస్టు హోం) మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య మొన్న శంకుస్థాపన చేశారు.

రాష్ట్రపతి

న్యూఢిల్లీ, డిశంబర్ 19: అజ్మీరు, వస్కీబాదుల్లో ఒకరోజు పర్యటించిన అనంతరం రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేటి ఉదయం న్యూఢిల్లీ చేరుకున్నారు.

కొత్త కమిషనర్

మద్రాస్, డిసెంబరు 19: శ్రీ జె. ఎ. అంబాశంకర్ మద్రాస్ కార్పొరేషన్ కమిషనరుగా శ్రీ గులాం మహమ్మద్ బాధ్యతనుండి వార్తీ తీసుకున్నారు.

ఉచితము: ఉచితము 12

తెల్లమచ్చలు

"స్వితిరా" తెల్లమచ్చలను సమూలముగా నాశనము చేయుటలో విశిష్టమైన ఆయుర్వేద ఔషధము. రాత్రం బవళ్ళు కష్టపడి సాధించిన దివ్య ఔషధము. ఒక నెల రోజులు ప్రచారమునకై ఉచితముగా ఒక సీసా నందు పంపబడును. వ్యాధికాలము ఉత్తరంలో వ్రాయండి.

Shyam Ayurved Bhavan
P. O. Katrisarai (Gaya)

భారతప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖవారు
యు. ఎస్. ఎస్. ఆర్. బృందముయొక్క అత్యంత ఆకర్షణీయమైన
నృత్య, సంగీత కార్యక్రమాన్ని
తేనాంపేట, మద్రాసులోని
ఎన్. ఐ. ఇ. టి. స్త్రీలకళాశాల థియేటరులో
సమర్పిస్తూన్నారు.
ఈ కార్యక్రమాలు ప్రతిరోజూ సాయంత్రం 6-30 గంటలకు
ఈరోజున, రేపు వుంటాయి
ప్రవేశ రుసుము: రూ. 10, 5, 3 మరియు 2.
టిక్కెట్లు మద్రాస్‌రాష్ట్ర సంగీత నాటక సంఘం వారివద్ద మరియు
ప్రదర్శన స్థలమువద్ద లభించగలవు
DA-64-494

కొత్తగా చదువనేర్చిన వారికి వ్రాయబడిన పుస్తకములకు యునెస్కో బహుమతులు
— నాల్గవ పోటీ

యునెస్కో ఆధ్వర్యాన కొత్తగా చదువ నేర్చిన వారికి వ్రాయబడిన పుస్తకములకు ఏర్పాటుచేయబడిన నాల్గవ పోటీకి ఎంట్రీలు కోరబడుచున్నవి. ఒక్కొక్కటి రూ. 1,100 విలువచేసే పదిహేడు బహుమతులు అత్యుత్తమమైన పుస్తకములు రచించిన రచయితలకు ఇవ్వబడతాయి. వీటిలో 4 బహుమతులు హిందీలోను, ఆస్సామీస్, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, కాశ్మీరీ, మలయాళం, మరాఠీ, ఒరియా, పంజాబీ, సింధీ, తమిళం, తెలుగు మరియు ఉర్దూ భాషలలో ఒక్కొక్క బహుమతి వుంటాయి. 1-1-1963 నుండి 31-12-1964 మధ్య ప్రచురించబడిన పుస్తకములు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హమైనవి.

వ్రాత కాపీలు అంగీకరింపబడవు.

ఆఖరు తేదీ: ఎంట్రీ ఒక్కింటికి రూ. 10 ఎంట్రీ రుసుముతో సహా ఎంట్రీలను దాఖలు చేయవలసిన ఆఖరు తేదీ 1965 మే 31.

ఇతర వివరములకు ఎస్. ఇ. యు. II సెక్షన్ ఆఫీసరును సంప్రతించండి.

విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము
సెంట్రల్ సెక్రెటేరియట్, న్యూఢిల్లీ-1
DA 64/456

మీకు చాలా ఉపయోగం

మనం పిల్లలను చదివిస్తే, వెంటనే ఉద్యోగం దొరికే చదువుగా ఉండాలి. లేదా వాళ్ళు స్వతంత్రంగా దానితో తేలించగలిగేవాళ్ళుగా ఉండాలి. పెద్ద ఆశలు పెట్టుకొని ఏదో చదివించి, చివరకు విపుద్యోగం దొరక్క గుమస్తాగా తయారుచేయటం మంచిదిగాదు. ఇవి తెలుసుకోవటానికి ఎ.ఎస్. మూర్తి, ఎం.ఏ. వారు తెలుగులో వ్రాసిన విద్యార్థిని ఆనేవున్నకం మీకు చాలా ఉపయోగిస్తుంది.

వెంటనే ఉద్యోగం

కొన్ని రకాల చదువులు, చదివిన వెంటనే పెద్ద ఉద్యోగాలు వస్తాయి. వీటికి పైస్కూలు చదువునుండి జాగ్రత్తపడాలి. అశ్రద్ధచేసి తరువాత విచారించి లాభంలేదు. వీటి వివరాలన్నీ విద్యార్థినిలో ఉన్నాయి.

డబ్బు లేదా

డబ్బులేక అబ్బాయిని చదివించలేక పోయామని విచారించవద్దు. స్కూలుఫైనలు చదివిన ప్రతివారికి వెలకు ఖర్చుల క్రింద రు. 40/- వరకు స్టయిపెండ్ యిచ్చి, ఉచితంగా చెప్పే అనేకరకాల చదువుల వివరాలన్నీ విద్యార్థినిలో ఉన్నాయి.

కొంచెం చదువు

స్కూలు ఫైనల్‌వరకు చదివి, ప్యాసయి లేక ఫెలయి, ఇంకా చదవలేక గుమస్తాగిరికి ప్రయత్నించవద్దు. వీరికి వంచవర్ష ప్రణాళికకు కొన్నివరకాల విద్యలవారు అసలే లేనందున ప్రభుత్వమే అన్ని ఖర్చులు భరించి ఉచితంగా విద్య చెప్పి మంచి ఉద్యోగాలిస్తుంది. ఇలాంటివి 90 రకాల విద్యావిధానాలు విద్యార్థినిలో ఉన్నాయి

వైద్య విద్యలు

ఆరవ తరగతినుంచి ఇంటరువరకు, ఆరు నెలలనుంచి ఆరు సంవత్సరాలవరకు చెప్పే 20 రకాల వైద్య విద్యలున్నాయి. వీటిలో ఏది చదివినా మంచి డాక్టర్లుగా పైకిరావచ్చు. ఏ తాపాతుకు ఆ రకమే. అన్ని వివరాలన్నీ విద్యార్థినిలో ఉన్నాయి.

ఇంజనీరింగు

మెట్రిక్కు పైలయినా ప్యాసయినా లేక ఏ కొంచెం చదువున్నా, చదవటానికి వీలైనవి 32 రకాల ఇంజనీరింగ్ చదువులున్నాయి. ఇవి చదివి బాగుపడే వివరాలన్నీ విద్యార్థినిలో ఉన్నాయి.

అమ్మాయిలకు

ఆడవారికి అనేక ప్రత్యేక చదువులున్నాయి. అవి చదివినవాడే పైకి రాగల్గుతారు. వాటి వివరాలన్నీ విద్యార్థినిలో ఉన్నాయి.

ఇంట్లో చదువులు

ఏదో పనిమానుకొంటూ, తీరిక కాలంలో యింటిపట్ట చదివి, పరీక్షకు వెళ్లి ప్యాసవటానికి వీలుగా మనదేశంలో అనేకచోట్ల ఏలుంది. కాలేజికి వెళ్ళకుండా ఇంటరు, బి.ఏ; ఎం.ఏ. గదివే వివరాలన్నీ విద్యార్థినిలో ఉన్నాయి.

ఉద్యోగంతో చదువు

పగలు ఏదైనా ఉద్యోగం చేస్తూ, కాలనిక చదువులు రాత్రులు చదువుచెప్పే కాలేజీలున్నాయి. వాటి వివరాలన్నీ విద్యార్థినిలో ఉన్నాయి.

సుఖజీవితం

కుర్చీలో కూర్చొని పనిచేస్తూ, సులభంగా డబ్బు సంపాదించటానికి వీలుగా 20 రకాల విద్యా వివరాలు విద్యార్థినిలో ఉన్నాయి.

చదువు రావటం లేదా

ఎంత ప్రయత్నించినా ఏమీ చదువు రావటం లేదని, అలాంటి అబ్బాయి మీకు ఉంటే విచారించవద్దు. వారే అందరికన్నా ఎక్కువ సంపాదిస్తారు. వారికి కావలసిన 84 వివరాలు విద్యార్థినిలో ఉన్నాయి.

మీరు విధిగా చదివితీరాలి

మనదేశంలోని అన్నిరకాల విద్యావివరాలు 'విద్యార్థిని' అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. ఇది చదివితే మీ పరిస్థితిని బట్టి పిల్లల చదువును నిర్ణయించుకోవచ్చు. శ్రమ కష్టపడి, వివరాలు తెలుసుకొని యీ పుస్తకం వ్రాయబడింది. మీ పిల్లలు బాగుపడడానికి మీరు విద్యార్థిని పుస్తకాన్ని దివి తీరాలి. 320 పేజీలు వెల రు. 5/- వి. పి. పోస్టు ఖర్చులు ఉచితం. మీ పిల్లలు బాగుపడాలంటే యీ పుస్తకం మీ యింట్లో ఉండి తీరాలి. దేశసేవ, ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర అనే అడ్రసుకు ఉత్తరం వ్రాస్తే మీకు కూడా వి. పి. పోస్టుద్వారా ఒక పుస్తకం పంపబడుతుంది.

SWASTIK

కెంప్‌వారి తామర మందు

చర్మ, చీడ వ్యాధులకు

కెంప్ అండ్ కం. లి.
బొంబాయి-28

KC-1186 TEL

పరిపాలనా బంధాలుతొలిగితేనే సాంకేతిక విప్లవం సాధ్యం

అ. భా. చెరుకుపరిశోధకుల సమావేశంలో సుబ్రహ్మణ్యం సలహా

కోయంబత్తూరు, డిసెం 19: దేశంలో శాస్త్రీయ సాంకేతిక విప్లవము రావాలంటే శాస్త్ర, సాంకేతిక రంగానికి పరిపాలనా సంబంధమైన బంధములనుండి విముక్తి వుండాలని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం చెప్పారు.

నేడు ఇక్కడ అఖిలభారత చెరుకు పరిశోధన అభివృద్ధి కార్యకర్తల అయిదవ మహాసభను, చెరుకు పుత్తత్తి సంస్థలో రైతు దినోత్సవమును ప్రారంభిస్తూ ప్రసంగములో ఇతర ప్రాంతాలవారితో దీటైన జాతీయాభిమానముతోపోటీచేసే యువకులు ఈదేశములో వున్నారని కేంద్రమంత్రి అన్నారు. అయితే దేశములో పరిస్థితి మాత్రం శాస్త్రజ్ఞులకు 'నిస్పృహో జనకము'గా వుందని చెప్పారు.

ఆహారసమస్య విషయమై ప్రస్తావించి తాము ఈ సమస్యను పూర్తిగా అవగాహన చేసుకున్నట్లు త్వరలోనే పరిష్కారమార్గము లభించగలదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. అందుకు వ్యవసాయోత్పత్తిని అధికముచేయడానికి శాస్త్రీయచర్యలతము, ఆధునికీకరణలను అమలుపరించడానికి తెగింపు అవసరమని ఆయన అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఇంకా ఇలా చెప్పారు: "ఆహారశాఖను చేబట్టగానే ముందుగా శాస్త్రజ్ఞులు, సాంకేతిక కార్యకర్తలలో ఉత్సాహము, కొత్త వాతావరణమును కల్పించే నిమిత్తము పరిశోధన కార్యక్రమం పునర్నిర్మాణమునకు పూనుకున్నాను. కొత్తగా ఏమి చేయాలన్నా నియమాలను, ఏదో ఒక తంచును ఉదహరించే పరిపాలకుల ధోరణి నాకుకూడా విస్పృహ కలిగించింది. రూల్సు, ప్రొసీజర్సు కోసము వున్నట్లు వారు భావిస్తూవుంటారు. ఈ నాడు మనదేశములో పరిస్థితి ఇది. ఈ ధోరణినుండి బయటపడకపోతే తెలివితేటలన్నీ విరుపయోగమౌతాయి. అందువలన ముందు శాస్త్రజ్ఞులను పరిపాలనా సంబంధమైన బంధాలనుండి విముక్తి చేయాలి. రూల్సు కొన్నిసమయాల్లో మంచివిగాను మరికొన్ని సమయాల్లో చెడ్డగాను పరిణమిస్తున్నాయి.

మనదేశంలో వైజ్ఞానిక సాంకేతిక విప్లవం రావాలంటే దీనిపైన ముఖ్యంగా ఆర్థిక మంత్రిత్వశాఖ ఆదుపాజ్ఞలూ, పరిపాలనా నియమనిబంధనలు సడలాలని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. మద్రాస్‌రాష్ట్రానికి పదేళ్ళు ఆర్థికమంత్రిగా వుండిన అనుభవంతో నే ఈ మాట చెబుతున్నానని, చాలా ముఖ్యమైన విషయాలుకూడా కొన్ని నిబంధనలు, పద్ధతులద్వారా ఉద్యోగులు అభ్యంతరాలు తెలుపుతూవుండటం పరిపాటి అని ఆయన అన్నారు.

తర్వాత శ్రీ సుబ్రహ్మణ్యం ఆహారపరిస్థితి గురించి చెబుతూ ప్రస్తుత క్లిష్ట పరిస్థితికి ప్రధాన కారణం జనాభాతోపాటుగా ధాన్యోత్పత్తి పెరగకపోవటమేనన్నారు. అందుచేత ఎక్కడో ఒకచోట కొరత అనేది ఉండక మానదనీ, అధికోత్పత్తి లేదా దిగుమతుల ద్వారాన

భారత విదేశాంగ విధానం - 4:

ఆఫ్రికన్ రాజ్యాలతో సంబంధాలు

శ్రీ జి. హెచ్. జాన్‌సన్

ఈ వివాదనిర్మాణం ప్రపంచ చరిత్ర లోలా గతకులు గతకులుగా ఉండి. ఇందుకు సంబంధించిన ఒప్పందం ఇంతకంటె స్పష్టంగా ఉంటే ఎంతో బాగుండేది. అయినా యిప్పుడు ఉన్నదానితోనే ముందుముందు ననిజరిగే సవకాశం కుదిరినప్పుడు. భారత విమాన లలానికి సూపర్సానిక్ విమానాలు సమకూర్చు కోవటం ఎట్లా? అన్న ప్రశ్నకు ఇది ముందు ముందు సమాధానంకాగలదు. అమెరికావారు, బ్రిటిష్‌వారు ఈ రకం విమానాలను మనకు సరాకరించారు. వారివలన ఇవి లభిస్తాయన్న ఆశ లేదు. రష్యా ఉన్నదంటే, చైనాలో విలువు కున్న వంతెనను తిరిగి నిర్మించుకో మన్న న్నది. అందువల్ల ఆ దిక్కున ఆశ పెట్టు కొనటంగూడా సమంజసంకాదు. ఫ్రెన్చ్ దిక్కు ఉన్నది. అనుకుందామా పెకింగ్ దిక్కా — రెండ్రాలు నిక్కపొడుస్తోంది. అందు వల్ల గత్యంతరంలేని అగత్యం ఏర్పడి భారత దేశం, ఆంబ్రిక్షల్‌కలు సమిష్టిగా ఇప్ప డే ఈ విమానాన్ని కష్టపడి కట్టుకో వలసిన అవసరం కలుగవచ్చు.

భారతదేశం జోర్డాన్‌తో, కువైట్‌తో సవిస్తరమైన ఒప్పందాలను, వాణిజ్యానికి, పరిశ్రమలకు సంబంధించి వ్రాసుకుంది. ఇటు వంటి ఒప్పందాలనే, భారతదేశం ఆసియా, ఆఫ్రికాలోని బహు రాజ్యాలతోగూడా వ్రాసు కోవలసి ఉంటుంది. ఆచరణదక్షమైన సహకారదీక్షకు ఈ ఒప్పందాలు పరికా మార్గాలు. రాయబారి జోప్రా, జోర్డాన్‌తో, కువైట్‌తో ఈ ఒప్పందాలు కుదరటానికి బాగా చేశారు. ఇవి ఉజ్జ్వలభవిష్యత్తుకు దారితీసే దీప స్తంభాలంటాని. ఆయన పేరిని మెచ్చుకొన్నారు. అందుకు ఆయనను ఎక్కువగా అభినందించారి.

దక్షిణ ఆసియా, లగ్నేయ ఆసియాలలోని దేశాలు చూస్తున్నంత తిరస్కారభావంతో పశ్చిమ ఆసియాను భారతదేశం చూస్తూ ఉండకపోవటం ఒక అదృష్టం. దీనికి సమీపాలిన రాయబారులను పంపించి ఆ ప్రాంతాలవెంటనే కూర్చుందామనుకుంటే పశ్చిమఆసియాతో సరిపోదని, భారతదేశం గ్రహించి ఉంటుంది, గ్రహించి వ్యవహరించటం, ఆగ్నేయ ఆసియా అదృష్టమని గూడా చెప్పాలి. పశ్చిమ ఆసియాలో భారతదేశం ప్రతినిధులు ఉన్నారంటే వారు సమస్యలు ఎక్కువమంది గూడా ఆ దేశాల్లో పని చేస్తు నారు. దక్షిణ ఆగ్నేయ ఆసియాలోని దేశ లలో మన ప్రతినిధులతో పోల్చిచూస్తే ఇది ఎంతో మెరుగ్గా కనిపిస్తుంది.

ఆఫ్రికాలో రెండు భాగాలున్నాయి. ఒకటి అరబ్ ఆఫ్రికా, ఇంకొకటి తదితరమైన ఆఫ్రికా. ఆ ఇతర ఆఫ్రికాలో భారతదేశం యోగక్షేమాలు పెద్దగా దెబ్బతినే పరిస్థితి ఏమీలేదు. ఇంకా చలాకాలందాకా అటువంటి పరిస్థితి ఏర్పడదు. 1961—62 లో తక్కిన ప్రపంచం అంతా ఆఫ్రికాలో ఇరుక్కుపోయింది. అదేదో మహారంగ స్థలమనుకున్నది. విరుటిసుంచి భారతదేశం గూడా ఇందులో ప్రవేశించినట్లు కనిపిస్తుంది. ఆఫ్రికాలో ఊరికే రాజ్యంమీద రాజ్యంగా, రాజ్యాలు స్వతంత్రం అవుతూ ఉంటే ఆ బహుత్వం భారతప్రభుత్వాన్ని ఎక్కువగా వెళ్లనున్నట్లు తోస్తుంది. బహుశః ఇందుకు ఒక కారణం ఉందేమో! సమితిలో ఈ రాజ్యాలు ఎన్ని ఉన్నాయో అన్ని ఓట్లు ఉన్నాయి. ఆ ఓట్లు కట్టుకోటానికి భారతదేశం తాపత్రయం చెందుతున్నదేమో!

సమితిలో ఓట్లకోసం ఇంత హడావుడిగా ఆఫ్రికాలోని నీగ్రోరాజ్యాలపట్ల ఇంత ఆసక్తిని ప్రదర్శించటం అవసరమనిపిస్తుంది. ఈ ఆసక్తిని, భారతదేశం, అంతకన్నా ప్రయోజనకరంగా తనకు సమీపంలోఉన్న (ప్రాణంతో సమాన) ప్రాంతాల విషయంలో చూపిస్తే ఎంతో పని జరుగుతుంది. ఈ ఆఫ్రికారాజ్యాలవంక చూస్తే వాటికి ఒక వరుస, తెన్నూలేదు. ఇవాళ ఉన్న ప్రాంతం రేపు ఉండదు. ఇవాళ వర్ధిత రేపు కనిపించదు. ఈ దేశాలలో భారతదేశం, పెద్దగా ఇరుక్కుని ఉండకపోవటం కొన్ని విశేషమును చెప్పాలి. అయితే ఈ ఆఫ్రికారాజ్యాల్లో మైత్రి నెరపవలసిన రాజ్యాలుగూడా కొన్ని ఉన్నాయి. వాటిలో మైత్రి నెరపవచ్చు. దూరంగా ఉండవలసిన, ఉంచవలసిన దేశాలు ఉన్నాయి. వాటిని జట్లాగే ఉంచవలసి ఉంది. ఆఫ్రికాపట్ల, భారతదేశం, సూతనంగా చూపించటం ప్రారంభించిన ఆసక్తిలో కొంత విచక్షణ అనే పాలను ఎక్కువ చేస్తే, పని జరుగుతుంది.

సమితిమాట రాగానే కైరోలో శ్రీ శాస్త్రి ప్రసంగం జ్ఞాపకం వస్తుంది. అక్కడ జరిగిన విజంధరాజ్యాల సభలో ఆయన ఒక మాట అన్నారు. సమితి ఏమో శాంతి రక్షణకోసం, అక్కడా ఇక్కడా ఏవో చర్యలు జరుపవలసి వస్తోంది. విజంధరాజ్యాలు ఇంటిలో సమితిని బలపరచాలి అని ఆయన కోరారు. ఈ విషయంలో భారతదేశం నిర్దిష్టంగా ఉంది. అటువంటప్పుడు మైత్రి రూపు, సమితిబలాన్ని పెంచేటప్పుడు అందులో భారతదేశం, చేయగలిగింది ఆప్పేమో అనిపిస్తుంది.

కైరో ప్రసంగంలో శ్రీ శాస్త్రి ఒక సమాహారాన్ని స్థాపించారు. అగ్ర రాజ్యాల పట్ల, ఆ రాజ్యాల చుట్టూఉన్న తక్కువ రాజ్యాలపట్ల భారతదేశం అనుసరించదగు విధానికి ప్రాణభూతమైన విషయం ఏమిటో ఆ సూత్రంలో ఉంది. ఆ దేశాలు భారత దేశానికి సమకూర్చుగల మద్దతు, చేయగల సహాయము, అందుకు వారి సంసిద్ధత, —వీటి అన్నిటిని అట్లాఉంచినా భారత దేశం, ఆ దేశాలపట్ల అనుసరించదగు విధానం "జాతి, మత, వర్ణ వివక్షతను విరుచని వ్యక్తి ప్రతిష్ఠపై, గౌరవంపై ఆధారపడియుండటం అవసరం. ఇది భారతదేశపు విధానానికి ప్రాణభూతమైన విషయమై ఉన్నది. ఈ ఒకటైన వ్యక్తి ప్రతిష్ఠ, గౌరవము, నియంతృత్వ రాజ్యాలలోకన్న, పద్ధతులలోకన్న తదితరమైన రాజ్యాలలో పద్ధతులలో దాపరికం లేని సమాజంలో తేలికగా సాధింపబడతవి. భద్రంగా రక్షింపబడతవి.

వెస్టిండీస్ విదేశాంగ విధానం అద్భుతమైనది, విశాలమైన భావప్రపత్తి కలిగినది కావచ్చు. ఉన్నతమైన ఆశయాల విషయంలోను, ఇతర అభిప్రాయముల విషయంలోను గొప్పగా కట్టబడిన కట్టడం లాగా కనిపించవచ్చు. కాని ఇందులోని సద్భావాలు, సంక్షేమ వ్యవహారము మొదలైనవి దీర్ఘకాలంమీద ఒక విధానం ఎట్లా ఉండాలో ఆలోచించి నిర్ణయించినవికాని, జాతియొక్క యోగక్షేమాలను, మేలుకంగా నమీక్షించి ఏర్పాటు చేసుకున్నవిగాని కావు. భారత జాతీయ ఉద్యమంయొక్క ప్రతిభావిశేషము ఆ ఉద్యమ నాయకులయొక్క గొప్పతనము ఈ విధానంగా రూపొందింది. ఆలోచించి ఏర్పాటు చేసుకున్నదికాదు. ఏవో భావాలు అందులో బయటి నుంచి నిక్షేపింపబడి సరిగా ఈ విధానం రూపు పొందింపబడింది.

ఇందులో గతంనుంచి సంక్రమించిన లక్షణాలుగూడా కొన్ని ఉన్నాయి. కొంత కాలం క్రింటివరకు "ఆఫ్రోఏషియా, "పదండి ముందుకు", "నడండి తోసుకు" 'శాంతియుత సహజీవనం' మొదలైన శబ్ద జాలం ఉండేవాలు అదొకవిధంగా కనిపించేది. కొంతకాలంవరకు, అటువంటి విధానం భారతదేశానికి సరిపోయింది. ప్రతి ఒక్కరితోను, సహవాసం అవసరమనటం గూడా అప్పుడు వెల్లబాటైంది. ఆ తరువాతగాని భారతదేశం తనయందు సహవాసం చెయ్యనివాళ్లగూడా ఉన్నారని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సహవాసం వెదకటం లేదని గ్రహించలేకపోయింది. మరి ఈ విధానం ఏకాంగ(వస్త్రంతో నిర్మించబడిన ఒంటిస్తంభపు విలాసపు చలువపందిరం లాంటిది కాబట్టి, అందులో ఒక పెద, ఒత్తి డులకు తట్టుకోలేక కూలిపోయేసరికి, ఆ కట్టడం అంతాగూడా నేలమాలిపోయింది.

ఇప్పుడు ఈ విదేశాంగ విధానానికి సంబంధించి భారతదేశం, ప్రధానతమంగా గుర్తించవలసిన విషయం ఒకటి ఉంది. కూలిపోయిన చలువపందిరం ఎట్లాగూ కూలిపోయింది. దానికి మరమ్మతులు తలపెట్టి లాభం లేదు. పునాదిదగ్గరనుంచి పై కప్పుదాకా తిరిగి నిర్మించుకోవలసి ఉంటుంది. పాత కట్టడాన్నే మరమ్మతు చేయటానికి పూనుకుంటే ఇప్పుడుఉన్న అసంతృప్తికరమైన పరిస్థితులలో— అది ఇంకోసారి పడిపోయే ప్రమాదం తటస్థపడవచ్చు. ఈ విదేశాంగ విధానాన్ని సమస్తంనీద ఆలోచన చేసి సంతోషజనపరుచుకోవలసి ఉంటుంది. ఆచరణలో పెట్టేటప్పుడు పూర్వంకన్నా, దాని వ్యాప్తి యొక్క విస్తీర్ణతగూడా కుదించుకొని అది, సవిస్తరంగా పెట్టుబెట్టుగా అవుల అరిగేట్లు చూచుకోవలసిగూడా ఉంటుంది. అప్పుడు ఈ విధానాన్ని గతంలోలాగా చల్లబడి, తేలుగుఉంటే పొగమంచులువచ్చి కమ్ముకుంటా, బ్రతుకుతెరువుకోసం జరూకష్టాలు పడే దైనందిన ప్రపంచంయొక్క పరుషవైఖరి రజోలేశాలు ముమ్మరంగా కుట్టి ఆ విధానం ఆకాశంమీదకాక, భూమిమీద సంచరించగల విధంగా రూపొందింది, చరితార్థము, కార్యసాధకము, కాగలుగుతుంది.

-స్టేట్స్‌మన్ సౌజన్యంతో]



రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ ఈనెల 14 వ తేదీన న్యూఢిల్లీలో అంతర్జాతీయ భూగర్భ శాస్త్రవేత్తల సభకు ప్రారంభోత్సవం జరిపారు. ఆ సందర్భంలో తీయబడిన ఈ చిత్రంలో రాష్ట్రపతి, సమావేశ అధ్యక్షుడు, అణుశక్తి సంఘానికి భూగర్భ విషయాల సలహాదారైన శ్రీ డి. ఎన్. వాడియా (ఎడమ) ఉన్నారు.

అమెరికన్ నీగ్రోల "నల్లముస్లిమ్" మతం

శ్రీ హెచ్. సైక్స్

అమెరికాలో ఇస్లాం మతాన్ని స్వజాతి ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్న ఒక తెగ అవతరించింది. వారు 'నల్ల ముస్లిములు', 'ఇస్లాం జాతి' అని పేర్లు పెట్టుకున్నారు.

వీరు అతివాదులు. అమెరికా శ్వేతజాతి పనాభాలో నీగ్రోలు చేరటం వారికి ఎంత మాత్రం ఇష్టం లేదు. ఈ అతివాద వర్గం యొక్క మొదటి నాయకుని పేరు ఎలిజా మహమ్మద్. ఈ వర్గంలో ఇప్పుడు దాదాపు లక్షమంది ఉన్నారని అమెరికా అధికార వర్గాల అంచనా. అయితే ఈ సంఘం వారుమాత్రం 7,50,000 మంది సభ్యులు ఉన్నారని అంటున్నారు. ఎలిజా మహమ్మద్ కొంత కాలం బాప్టిస్ట్ మినిస్టర్‌గా పని చేశారు. తర్వాత ఆయన క్రైస్తవ మతాన్ని విడిచి పెట్టి జాతి విచక్షణ, ఆధ్యాత్మిక చింతనల వింత మేళవింపుతో ఒక స్వంత మతాన్ని స్థాపించారు.

మొదట ఆయన పేరు ఎలిజాపూలే. వయస్సు 62 సంవత్సరాలు. ఆయన అమెరికన్ నీగ్రో.

ముఖ్యంగా ఆయన మతం క్రైస్తవమతం విఫలమైందని, క్రైస్తవ మతస్థులైన అమెరికన్ రాజకీయ నాయకులు దేశంలోని నీగ్రో జనాభాకు స్వేచ్ఛ కల్పించటంలో పూర్తిగా విఫలులైనారని బోధిస్తున్నది. అందువల్ల అమెరికా శ్వేతేతరులకి మిగిలిన మార్గం ప్రత్యేక జనం లేని మతం నుండి, ఆ మతంతో సంబంధం ఉన్న శ్వేతజాతి వారి నుండి పూర్తిగా విడిపోయి తన స్వంత దేశాన్ని తాను నిలబడటం అని ఈ మతం అంటున్నది.

ఈ బోధనలప్రకారం 'నల్ల ముస్లిమ్‌లు తమ దేశ వ్యవహారాల్లో పాల్గొనటం దాదాపు పూర్తిగా మానేశారు. వారు వోటు చేయరు. సహజులు అమెరికా రాజకీయాల్లో పాల్గొనరు. అని అమెరికన్ క్రైస్తవులు, యూదులు చూసుకోవలసిన వ్యవహారాలని వారి భావం. యూదులపై 'నల్ల ముస్లిమ్‌లు' తీవ్రమైన ద్వేష ప్రచారాన్ని సాగిస్తున్నారు.

న్యూయార్క్‌లో నీగ్రోలుండే ప్రాంతం కూలీ చేయించుకునే పెద్ద యజమానులు యూదులే. ఈ విషయం 'నల్ల ముస్లిమ్'లకు సందిచ్చింది.

ఈ ఉద్యమం తాలూకు మత సిద్ధాంతం మరీ చిత్రంగా ఉన్నది. దేవుడు నల్లగా ఉంటాడని మానవజాతిలో అతని సంతతి వారమని నిజంగా చెప్పుకోతగ్గిన వారు ఒక్క నీగ్రోలే నని ఈ సిద్ధాంతం అంటున్నది. ఇటువంటి పుట్టుక కలవారు కాబట్టి వారు ఎటువంటి తప్పులు చేయరని, శ్వేతజాతి అమెరికన్ చెడ్డతనం మూర్తీభవించినవ్యక్తి అని ఈవాదం.

అయితే జహరంగంగా జాతి విద్వేషాన్ని బోధించకుండా ఎలిజా మహమ్మద్ జాగ్రత్త పడ్డారు. కాని "నీగ్రోలు ఇతరులు ప్రసక్తి లేకుండా తమలో తాము ఒకరి నొకరు ప్రేమించుకోవాలి" అని ఆయన ఆదేశం. ఎలిజా అనుయాయులు, రెండవ నాయకుడు అయిన పదవ మాల్కమ్ ఇంకొంత ముందుకు పోగి "మన వ్యవహారాల్లో ఇతరులకు స్థానం లేదు" అన్నారు.

వారి మతం ఇది— దేవుడు, వల్లవారు ఒకటే. వారంతా దైవ పుత్రులు. సమాజపుకు వ్యతిరేకమైనది తెలుపు. ప్రపంచంలోని నల్ల వారంతా తమ నాయకులైన అమెరికా నీగ్రోల విజయానికి ఎదురు చూస్తున్నారు. అనుమతం లోని అమెరికా నీగ్రోలు శ్వేతజాతీయులు కాని, తెల్లవారు నీగ్రోలతో కలిసి జీవించటానికి సర్దుకుపోయే అవసరంకాని లేదు పోవటం. ఈ రెండు బాటలూ శాశ్వతంగా విడిపోవాలని, నీగ్రోలు స్వేచ్ఛపొందాలని ఉండాలని ధ్యేయం శాసించింది వారంటారు.

ఈ మతంలో చేరినట్లు అత్యంత ప్రచారం చేయబడిన వ్యక్తి బాక్సర్ కాసియస్‌క్లే. అతడు ఈ మతంలో చేరగానే 'మహమ్మద్ అలీ'గా పేరు మార్చుకున్నారు.

ఈ ఉద్యమం అమెరికా వెలువల కూడా వ్యాపిస్తున్న సూచనలు ఇటవల కనబడ్డాయి. ఇటవల పదవ మాల్కమ్ స్వయంగా బ్రిటన్‌లో మలేసియా యువముస్లిమ్‌ల సమ్మేళనం నుద్దేశించి మాట్లాడారు. జమైకాలో ఈ మత సందేశాన్ని వ్యాప్తి చేయటానికి దూతలను పంపించారు.

కాని ఒక క్షేత్రంలో ఈ మతంవారికి తమమతం స్వీకరించటానికి అంగీకరించే వారు అరుదుగా కనబడవచ్చును— అది ప్రపంచంలోని సనాతన ముస్లిమ్ క్షేత్రం.

(నౌన్)

పంచాయతీరాజ్య మహిళాసంఘం

అడ్‌హాక్ సంఘం ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబరు 17: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మహిళాసంఘం ప్రథమ సమావేశము గత వారం సాంఘిక సంక్షేమమంత్రి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి అధ్యక్షతక్రింద జరిగింది. సంస్థలక్ష్యాలను, ఉద్దేశ్యాలను వివరించినతరువాత ఈ క్రిందివారితో అడ్‌హాక్‌సంఘం ఒకటి ఏర్పడింది.

అధ్యక్షురాలు : శ్రీమతి జయలక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు : శ్రీమతి రుక్మిణీదేవి, కార్యదర్శులు: శ్రీమతి కమల సంజీవరావు, శ్రీమతి కుముద్‌నాయక్, కోశాధికారి : శ్రీ ఎస్. యల్. దేవి.

ఆయా జిల్లాలకు ఈ క్రిందివారిని కన్వీనర్లుగా నియమించారు :

శ్రీమతి సీతాకుమారి (హైదరాబాద్ నగరం) శ్రీమతి సంగం లక్ష్మీబాయి (హైదరాబాద్‌జిల్లా) శ్రీమతి పి. శాంతారెడ్డి (మెదక్) శ్రీమతి కమలా కృష్ణారెడ్డి (నిజామాబాద్) నిర్మలాదేవి (కరీంనగర్) మనూబాయి (ఆదిలాబాద్) వాణీ రమణరావు (ఖమ్మం) యోగమణి (నల్గొండ) కనకరత్నమ్మ (వరంగల్లు) శాంతాబాయి (మహబూబ్‌నగర్) రామానుజమ్మ (కర్నూలు) రామసుబ్బమ్మ (కడప) రత్నాబాయి (గుంటూరు) హెచ్‌వి (అనంతపురం) శ్రీమతి పి. సుందర్ (నెల్లూరు) కొండా పార్వతీదేవి (గుంటూరు) శ్రీమతి సూర్రి (కృష్ణా) శ్రీమతి దువ్వరంబాయి (పశ్చిమ గోదావరి) శ్రీమతి కమలాచౌదరి (తూర్పు గోదావరి) శ్రీమతి లక్ష్మీ నారాయణమ్మ (శ్రీకాకుళము)

రాజధాని వార్తలు

డి.యం.ఎస్. తరగతి ప్రారంభం

ముఖ్యమంత్రికి జి. సి. ఐ. యం. విద్యార్థుల విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 18: సమ్మెలో వున్న జి. సి. ఐ. యం. విద్యార్థుల కార్యాచరణ సంఘం ఆంధ్రప్రదేశ్‌లో సంక్షిప్త యం. బి. బి. ఎస్. కు పనికివచ్చే డి. యం. ఎస్. తరగతి ప్రారంభించే విషయమై ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డికి ఒక విజ్ఞప్తిని సమర్పించారు. ముఖ్యమంత్రి తమ విన్నపమును సానుభూతముగా విన్నట్లు కార్యాచరణ సంఘం ప్రతినిధి చెప్పారు.

డి. యం. ఎస్. తరగతిని ప్రారంభించడానికి ప్రభుత్వము అంగీకరించేవరకు ముఖ్యమంత్రి నివాసమందుగల 8 రోజులనుండి జరుగుతున్న సత్యాగ్రహమును కొనసాగించాలని నిశ్చయించారు.

విశ్వవిద్యాలయాల్లో సేవ పరిశోధనా తరగతులు

సి. ఐ. బి. డైరెక్టరు వర్మ సూచన

హైదరాబాద్, డిసెంబరు 18: విశ్వవిద్యాలయాల్లో సేవపరిశోధనా తరగతులను ప్రారంభించడము అవసరమని కేంద్ర వేరపరిశోధనాసంస్థ డైరెక్టరు శ్రీ సి. పి. వర్మ నేడు ఇక్కడ చెప్పారు. వేరము చేయడము కూడా ఒక వ్యాధిలాంటిదనీ, సాధ్యమైనంతవరకు ప్రారంభదశలోనే నిరోధమునకు యత్నించాలని శ్రీ వర్మ అన్నారు.

వైద్యశాస్త్రసంస్థలో 'క్రిమినాలజీ బోధన' పై జరిగిన గోష్ఠిలో శ్రీ వర్మ మాట్లాడారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, డిశంబర్ 18: ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి జనవరి 2 వ తేదీన మీనాక్షమలో ఢిల్లీ వెడతారు. జనవరి 3 నుండి 5 వరకు కేంద్రమంత్రులతో చర్చలు. జనవరి 6 న కలకత్తా చేరుకొంటారు. 7 నుంచి 9 వరకు దుర్గాపూర్‌లో వుంటారు. 11 వ తేదీన విజయనగరంలో సర్వారాయ టెక్స్‌టైల్ మిల్లును ప్రారంభించి సాయంత్రానికి రాజధానికి తిరిగివస్తారు.

మునిసిపలు పరిపాలనమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య డిశంబరు 26 న ఢిల్లీ వెడతారు. 29 నుండి 31 వరకు వండీఫుల్‌లో గృహనిర్మాణశాఖ మంత్రుల సమావేశములో పాల్గొని జనవరి 1 న ఢిల్లీకి తిరిగివస్తారు. 4 కు కలకత్తాచేరి 12 వ తేదీన విజయవాడ వెడతారు.

హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మదఖాన్ 20 వ తేదీన సూర్యాపేట వెడతారు. తరువాత విజయవాడ వెళ్లి 21 న తిరిగి వస్తారు.

పశ్చిమకోస్తామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి డిశంబరు 22 న కొరులో సరంగుల్లు వెడతారు. 23 వ తేదీ రాత్రికి ఖమ్మం మకాం. 24 మధ్యాహ్నానికి కొత్తగూడెం చేరుకుంటారు. 25 మధ్యాహ్నం కల్లూరు చేరుతారు. రాత్రికి గోపాలపురం మకాం. 26 న తాడేపల్లిగూడెం ఉదయం 10 గంటలకు ఆంధ్ర గ్రామోద్యోగ అధికారుల సమావేశాన్ని ప్రారంభిస్తారు. 27 న తాడేపల్లిగూడెం నుంచి బయలుదేరి విజయవాడ చేరుకుంటారు. 28 న కృష్ణాబారాజ్ కింద ఆయకట్టు అభివృద్ధి సభకు హాజరై సందిగామమీదుగా రాత్రికి హైదరాబాద్ చేరుతారు.

దినఫలం

21-12-1964 సోమవారం

[శకవం॥1886మార్గశిరమాసం30]

మేషం :

(అశ్వి, భర, కృ, 1పా)

మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహించవలసి వస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. భరణిసక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం :

(కృ2, 3, 4 పా, రోహి, మృ 1, 2 పా)

వృత్తి వ్యాపారాల్లో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలించగల సూచనలు ఉన్నాయి. ఆర్థిక వ్యవహారాల్లో మీరు మొగమాటలకు లొంగిపోవడం వలన తరువాత యిబ్బంది రావచ్చును. అలంకార వస్తువులు కొంటారు. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

మిథునం :

(మృ 3, 4 పా, ఆర్ద్ర, పున 1, 2, 3 పా)

ఆర్థిక వ్యవహారాలు యిదివరకటికంటే బాగా ఉండవచ్చును. అధికారులవలన జరగవలసిన పనులకు ఆటంకాలు రాగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో అధికారులతో భేదాభిప్రాయాలు రావచ్చును. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం :

(పున 4 పా, పుష్య, ఆశ్లే)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. భారీయెత్తున చేసే వ్యాపారాల్లో మీరుచేసే ప్రయత్నాలు ఫలిస్తాయి కుటుంబ వ్యవహారాల్లో యేర్పడిన భేదాభిప్రాయాలు తొలగిపోతాయి. పుష్యమీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

సింహం :

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)

వృత్తివ్యాపారాల్లో మామూలు వ్యవహారాలకు కూడా వ్యయప్రయాసలకు గురికావలసిన పరిస్థితి యేర్పడుతుంది. ఆరోగ్యవిషయంలో జాగ్రత్త అవసరం. ప్రయాణాలు ఫలించగల సూచనలు లేవు. పుబ్బానక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం మంచిది.

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త, 1,2 పా)

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులేకుండానెరవేరతాయి. ఆదాయం మామూలుగావేంటుంది. ఆర్థికంగాఒత్తిడికలిగగల సూచనలు ఉన్నాయి. సంతానికి కించిదనారోగ్యం చేయవచ్చును. హస్తానక్షత్రజాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల :

(చి 3, 4 పా, స్వాతి, విశా 1, 2, 3 పా)

మీరు యిదివరకు ప్రారంభించి తరువాత నిర్లక్ష్యంచేసిన వ్యవహారాలను యిప్పుడు పూర్తిచేయగలరు. వృత్తిలో అనుకూల వాతావరణం యేర్పడుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. విశాఖానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

వృశ్చికం :

(విశా 4 పా, అనూ, జ్యే)

ఈదినం నిన్నటికంటే బాగా ఉంటుంది. వృత్తివ్యాపారాల్లో యేర్పడిన చికాకులు చాలవరకు తొలగిపోతాయి. ఉద్యోగంలో అనుకూలమైనవార్తలను వింటారు. ఎరిలోను మాట పట్టింపులకు దిగవద మంచిదికాదు. అనూరాధా నక్షత్రజాతకులకు మాత్రం అంతి బాగా ఉండదు.

ధనుస్సు :

(మూల, పూర్వా షా, ఉషా 1 పా)

మీరు యింతవరకు యెలో కృషిచేసి ఒక దారికి తెచ్చిన వ్యవహారాల్లోకూడా మరల చికాకులు రావచ్చును. వృత్తిలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తారు. పూర్వాషాఢా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగానే ఉంటాయికాని మీరు వ్యవహారాలు ప్రారంభించడానికి సమయంకాదు. కోర్టు వ్యవహారాల్లో యేర్పడిన చికాకులు యింకా తొలగిపోవచ్చును. కుటుంబ సంతోషం అభివృద్ధిస్తుంది. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కుంభం :

(ధని 3, 4 పా, శత, పూభా 1, 2, 3 పా)

మీరు యిదివరకు జరిపిన వ్యవహారాలవల్ల యిప్పుడు ఆర్థికంగా యిబ్బంది రావచ్చును. సాంఘిక వ్యవహారాల్లో ప్రయోజనంలేని బాధ్యతలను వహిస్తారు. ప్రయాణాలు ఆంతగాఫలించక పోవచ్చును. శతభిషా నక్షత్రజాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా ఉండడం మంచిది.

మీనం :

(పూభా 4 పా, ఉభా, రేవ)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగడంవలన ఆదాయం పెరగవచ్చును. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి: సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. ఉత్తరాభాద్రా నక్షత్ర జాతకులకుమాత్రం అంత బాగా ఉండదు.

-మహేష్]

దిగుమతులపై సర్ ఛార్జి

బ్రిటన్ విధింపుపై గాట్ మండలి తీర్పు

జనీవా, డిశంబరు 19: దిగుమతులమీద బ్రిటన్ విధించిన సర్ ఛార్జ్ "గాట్ ఒప్పందంక్రింద అదేశం బాధ్యతలకు ఎంతమాత్రము" అనుకూలంగా లేదని, వ్యతిరేకంగా వున్నదని "గాట్" రాజ్యాల మండలి నిన్న స్పష్టంగా ప్రకటించింది.

అయితే ఈ ఒప్పందంక్రింద ఇందులోని సభ్యరాజ్యాలు వర్తకాపరు చర్యలను జరపడము, జరుగకపోవడము అన్న విషయాన్ని ఈ మండలి ఆయా రాజ్యాలకు వదలివేసింది.

ఈ మండలి ఈ నెల ఖరి నేడు ఒక అధికార ప్రకటనద్వారా అభివ్యక్తం చేయబడింది.

రాజమండ్రిలో ట్రాక్టర్ ప్రమాదం

డ్రైవరు మృతి : 4 గురికి గాయాలు

రాజమండ్రి, డిశంబర్ 20 : నిన్న ఇక్కడ ఆశోకనగర్‌లో సంభవించిన ట్రాక్టర్ ప్రమాదంలో 4 గురు గాయపడ్డారు. ట్రాక్టరు డ్రైవరు చనిపోయాడు.

గాయపడినవారిలో ఒక గర్భిణి స్త్రీతోపాటు ఇద్దరు స్త్రీలు, ఇద్దరు పురుషులు వున్నారు.

ఎదురుగావస్తున్న రిక్షాతో ఢీకొనకుండా మాచేమిత్తము (ట్రాక్టరును డ్రైవరు పక్కకు త్రిప్పాడట. ఇలా చేయడంలో డ్రైవరు క్రిందికి పడిపోయాడు. రిక్షా డ్రైవరు, రిక్షాలోని ఒక ప్రయాణికుడు గాయపడ్డారు. ఆ తరువాత డ్రైవరులేని (ట్రాక్టరు అరాగేసోయి ఒక ఇంటిగోడను గుద్దుకున్నది. గోడ పడిపోగా ఇంటిలోకి పోయింది. ఫలితంగా ఒక గర్భిణి స్త్రీతోపాటు ఇద్దరు స్త్రీలు గాయపడ్డారు. ఆస్పత్రిలో చేర్పించబడిన రిక్షా డ్రైవరు పరిస్థితి ప్రమాదకరంగా వున్నట్లు తెలుస్తున్నది.

(స్వ. వి.)

లఘుపరిశ్రమలకు విదేశీద్రవ్యం

ఉత్పత్తిదార్లసంస్థ సూచనలు

బొంబాయి, డిశంబరు 19: లఘుపరిశ్రమలలో ఎగుమతులకు అనువైన సరుకులను ఉత్పత్తిచేస్తున్న పరిశ్రమలకు విదేశీద్రవ్యపు కొరతను తీర్చడానికి 'అవార్డుధి'ని ఒకటాన్ని వెలకోల్పాలని అఖిలభారత ఉత్పత్తిదార్లసంస్థ కేంద్ర వాణిజ్యమంత్రికి సమర్పించిన ఒక మెమొరాండంలో సూచించింది.

హెనీ ★ ★ కార్ల్ ఆండర్సన్



త్రిభాషాసూత్రాన్ని త్రికరణ శుద్ధిగా అమలుజరపాలి

ఉత్తరాది రాష్ట్రాలవారికి గవర్నర్ శ్రీ పట్టాంథానుపిళ్లై హితవు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 19 :

"ఉత్తరాది రాష్ట్రాలవారు త్రిభాషా సూత్రాన్ని నిజాయితీతో అమలు జరుపాలి. ఆ రాష్ట్రాలలోని విద్యార్థులు, హిందీ, ఇంగ్లీషులతోపాటు దక్షిణాది భాషలలో ఒకదానిని విధిగా నేర్చుకోవాలి" అని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టంథానుపిళ్ళై నేడిక్కడ చెప్పారు.

ఇక్కడ ఆర్.బి.ఆర్.ఆర్. స్త్రీల కళాశాలలో—కళాశాలకు సంబంధించిన విద్యావిషయక సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ గవర్నర్ యింకా ఇలా అన్నారు:

"దేశమంతటా యీ త్రిభాషా సూత్రమును త్రికరణశుద్ధిగా అమలుజరిపినప్పుడు బోధనా భాష విషయంలో ఎలాంటి యిబ్బందిరావుండదు. మూడుభాషలలోను అవసరమైన పరిజ్ఞానమును విద్యార్థులకు సమకూర్చాలి. అప్పుడు పాఠశాలల్లోను, కళాశాలల్లోను విద్యార్థులకు ఏ భాషలో బోధించారన్న ప్రసక్తిరాదు."

సమావేశానికి యు.జి.సి. అధ్యక్షుడు డా.డి. పి. కొఠారీ అధ్యక్షతవహించారు. ఈ సమావేశాన్ని ఆంధ్రప్రదేశ్ అనుబంధ కళాశాలల ఉపాధ్యాయులు, యాజమాన్య సంఘాల సమన్వయ ఏర్పాటుచేసింది.

మహాసభను ప్రారంభిస్తూ గవర్నర్ ఇలా అన్నారు: "స్వాతంత్ర్యమువచ్చి 17 సంవత్సరాలు అయినా విద్యారంగములో అభివృద్ధి అతిస్వల్పముగా వుండటం విచారకరము. ఆ స్వల్ప అభివృద్ధి అయినా వ్యక్తుల కృషివలిన మాత్రమే జరిగింది. కేరళలో అనుభవాన్ని పురస్కరించుకొని నేనీ విషయం చెపుతున్నాను. ప్రాథమికవిద్యకు పూర్వమునుంచీ విశ్వ విద్యాలయం దశవరకు విద్యపట్ల అధికముగా శ్రద్ధ చూపించాలి. ఎక్కువగా సవాయంచేయాలి. 14 ఏళ్ల లోపువారికి ఉచిత నిర్బంధ ప్రాథమికవిద్య గరపాలని రాజ్యాంగములో వున్నా భారతదేశములో పరిస్థితి అసంతృప్తికరముగా వుంది. పల్లెల్లో రిజిస్టరులలో పేర్లువున్నా హాజరుమాత్రం చాలా తక్కువగా వుంటున్నది.

ఇక బోధనా భాష విషయంలో త్రిభాషా పథకము బాగావుంది. ఇందువలన విద్యార్థులకు ఇంగ్లీషు, హిందీ, మాతృభాషను నేర్చుకొనే అవకాశము కలుగుతోంది. అయితే ఈ మూడు భాషలను తుల్యంగా నేర్చితే బోధనా భాష ఏదైనా ఇబ్బంది వుండదు. దేశము అంతా సంపన్నంగా వుంటే తప్ప బోధనకు ఇంగ్లీషు స్థానే హిందీరావడము సాధ్యంగాదు. బోధన హిందీలో జరిగితే జాతీయ సమైక్యతకు తోడ్పడుతుందని కొందరు అంటున్నారు. ఉత్తరాది విద్యార్థులు హిందీ ఇంగ్లీషుగాక ఏదైనా ఒక దక్షిణాదిభాషను అభ్యసించడము అవసరం, అది భావ సమైక్యతకు ఎక్కువగా తోడ్పడుతుంది"

విద్యార్థులలో అవిధేయత గూర్చి మాట్లాడుతూ గవర్నరు చాల విచారం తెలియజేశారు.

అయితే, ఇందుకు విద్యార్థులను మాత్రమే నిందించ లాభంలేదు. అవిధేయత, పరీక్షా విధానము, వసతి సౌకర్యాలు పరస్పరానుబంధము వుంది. విద్యాభివృద్ధికి విద్యలో ఉత్తమ పద్ధతులు, తరుచు విద్యార్థులం కృషి శిక్షణలిన అవసరం. ఈనాడు ఎవరికుడితే వారికి చిన్నతనవిద్య, విశ్వవిద్యాలయంవిద్యకు వెళ్లే అవకాశము వుంటున్నది. ఈ పద్ధతి మారి విద్యావిధానములో నైపుణ్యము వుండాలి.

విశ్వ విద్యాలయాల విశాల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. సి. కొఠారీ అధ్యక్షోపన్యాసములో పేర్కొనారు, పేర్కుకునేవారి మధ్య అనుబంధము ఎక్కువగా వుండాలన్నారు.

"ఇప్పుడు భారతదేశములో విద్యకు, వాస్తవ జీవితానికి సాంధ్యతలేకుండా వుంది. నిర్మాణ సమాజానికి సన్నిహితంగావాలి. కళాశాలల్లో, విశ్వ విద్యాలయాల్లో దృక్పథము మారాలి. విద్యాభివృద్ధి శిక్షకుల్లు, విద్యార్థులు సీనియరు జూనియర్ భావంతో వ్యవహరించాలి.

శ్రమపడి పనిచేస్తేగాని విద్యాభివృద్ధి సాధ్యంగాదు. జపాన్‌లో విద్యార్థులు రోజుకు 12 గంటలు, కొన్ని సందర్భాలలో 18 గంటలు కూడా పనిచేస్తారు. ఆ పద్ధతిని ఇక్కడ కూడా అనుసరించ వచ్చును. అని శ్రీ కొఠారీ చెప్పారు.

"దురదృష్ట వశాత్తు భారతదేశములో ప్రజలు పట్టణాలు, పల్లెలు అనే రెండు ప్రపంచాల్లో వుంటున్నారు. రెంటికి సంబంధములేదు. తేడా బాగా పల్లెల్లో వుండే 35 కోట్ల జనము నిరక్షరాస్యులుగా వుంటున్నారు. ఈ శాస్త్రీయ సాంకేతిక యుగములో నిరక్షరాస్యత తొలగితే తప్ప అభివృద్ధి సాధ్యంగాదు. విద్య నిమిత్తము బ్రిటన్‌లో సంవత్సరానికి ప్రతి శిర్షవ్యయం రు 400 అయితే భారతదేశములో రు 7 లు మాత్రమే వుంది. విద్య నిమిత్తము పెట్టుబడి అతి స్వల్పంగా వుంది." అని శ్రీ కొఠారీ చెప్పారు.

విద్యార్థులలో అవిధేయతగూర్చి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులమధ్య సంబంధము శూన్యమని చెప్పవచ్చని శ్రీ కొఠారీ చెప్పారు. విద్యార్థులు పేర్లు ఏమిటో కూడా ఉపాధ్యాయునికి తెలియవు. కళాశాలల్లో సంబర్లుపిలిచి హాజరువేస్తే నేస్తున్నారు. ఈ పద్ధతికన్న హాజరువేయటం తీసుకోకుండా వుండటం మేలుకని డాక్టరు కొఠారీ అన్నారు.

మహాసభ ప్రధాన డైరెక్టరు డాక్టరు దుర్గాబాయి దేశముఖ్ మహాసభ ఉద్దేశ్యాలను లక్ష్యాలను వివరించారు. భారతదేశములో ప్రమేయరంగము నిర్వాహకవిషయములో ప్రధాన పాత్ర వహించిందని అన్నారు. ప్రాథమికంలో విద్యనిమిత్తము తగినంత ధనమును కేటాయించుటలేదని ఆమె చెప్పారు.

ప్రారంభములో అహ్వాన సంఘం అధ్యక్షుడు డా. జి. ఎస్. మేల్కోటే గవర్నరుకు ప్రతినిధులకు స్వాగతము చెప్పారు.

వివిధ ప్రవేటు కళాశాలలు రాష్ట్రాలు, కేంద్రప్రభుత్వ ప్రతినిధులు రాష్ట్రంలోని నాలుగు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు, చదివరులు వచ్చారు.

శ్రీ నయ్యద్ అలీ అక్బర్ వందన సమర్పణ చేశారు.

అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

జనవరి 8-న రాష్ట్రపతిచే ప్రారంభం

న్యూఢిల్లీ, డిశంబరు 18: 19 చలనచిత్రాలు, 26 నిడివిలక్కువ చలనచిత్రాలు జనవరి 8 వ తేదీనుండి భారతదేశంలో జరుగనున్న తృతీయ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో పోటీ చేస్తున్నాయి. ఈ పోటీలో 29 దేశాలు పాల్గొంటున్నాయి.

ఇవికాక నిడివిలక్కువ చిత్రాల పోటీలో మరో మూడు దేశాలు, ఐక్యరాజ్యసమితి పాల్గొంటున్నాయి.

జనవరి 8 వ తేదీన రాష్ట్రపతి ఇక్కడ ఈ చలనచిత్రోత్సవాన్ని ప్రారంభిస్తారు.

పోటీలో పాల్గొంటున్న భారత చలనచిత్రం బెంగాలీలో తీయబడిన 'నిర్జన్ సైకత్' నిడివిలక్కువచిత్రం లాహాల్. స్పిట్టీ.

చలనచిత్రాల పోటీలో పాల్గొంటున్న దేశాలు భారత్, బ్రిటన్, బల్గేరియా, సింహాలదేశం, జెకోస్లావాకియా, ఫ్రాన్సు, జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్, హాంగ్‌కాంగ్, హంగరీ, ఇటలీ, జపాన్, పోలాండ్, రుమేనియా, స్పీడన్, టర్కీ, యు. ఏ. ఆర్. అమెరికా, రష్యా, యుగోస్లావియా నిడివి తక్కువ చిత్రాల పోటీలో జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్, హాంగ్‌కాంగ్, హంగేరీ, స్వీడన్, టర్కీ పాల్గొనటంలేదు.

ఐక్యరాజ్యసమితి నిడివి తక్కువ చలనచిత్రాల్లో మాత్రమేపాల్గొంటున్నదేశాలు కెనడా, ఫిన్లాండ్ ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, మలేషియా, నెదర్లాండ్స్, మొరాకో నిరియా, ఆస్ట్రేలియా, డెన్మార్క్, మ్యాజిలాండ్, పోటీకి కాకుండా నిడివి తక్కువ చిత్రాలను ప్రదర్శిస్తున్నాయి.

కుటుంబం నియంత్రణం సంసార సంక్షేమం

శాస్త్రి అభివర్ణన

న్యూఢిల్లీ, డిశంబరు 17: కుటుంబ నియంత్రణం కార్యక్రమాన్ని ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి నేడు సంసారసంక్షేమంగా అభివర్ణించారు: కుటుంబం సుఖంగా వుండటానికి, తల్లుల ఆరోగ్యం బాగావుండటానికి పిల్లలు తక్కువగా వుండటం అవసరమనికూడా ఆయన చెప్పారు.

కుటుంబ నియంత్రణ వారోత్సవాల సందర్భంలో ఆకాశవాణిద్వారా ఒక సందేశం ఇస్తూ తక్కువమంది పిల్లలువున్నప్పుడు తల్లిదండ్రులకు వారివిగూర్చి శ్రద్ధవహించడానికి ఎక్కువ వీలవుతుందని వారి విద్యాబుద్ధులు కరవడం లేదిక అవుతుందని కూడా ప్రధాని వివరం చేశారు.



భాండారావద్ద ఆయుధకర్మాగారంలోని ఒక విభాగం ఆధునిక ప్రేలుడువదార్థాలను తయారుచేస్తుంది. 5 వేల ఎకరాలలో రు. 16 కోట్ల ఖర్చుతో నిర్మించబడిన ఈ కర్మాగారానికి రక్షణ ఉత్పత్తిమంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ ఈనెల 19—వ ప్రారంభోత్సవం గావించారు.

భండారావద్ద ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

థామస్‌చే ప్రారంభోత్సవం

నాగపూర్, డిసెంబరు 19: భండారావద్ద 11 కోట్ల ఖర్చుతో నిర్మించిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి కేంద్రరక్షణ ఉత్పత్తి మంత్రి శ్రీ ఏ. ఎం. థామస్ ప్రారంభోత్సవం చేశారు.

భండారా ఇవ్వటకు 40 మైళ్లదూరంలో వుంది.

ఇట్లా దేశం ఎక్కువ ఆర్డినెన్సు ఫ్యాక్టరీలను నిర్మించడం ప్రభుత్వానికి ముచ్చటయేమీ కాదని, దేశానికి అవసరత వచ్చినప్పుడు, దేశంపై దురాక్రమణ జరిగినప్పుడు అందుకు దేశాన్ని సంసిద్ధంగా వుంచడం కోసమే ఇవి నిర్మించబడుతున్నాయని ఆయన అన్నారు.

దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడిన దగ్గరనుంచి రక్షణఉత్పత్తి ప్రారంభం చేయబడిన కర్మాగారాలలో ఇది మూడవదని, ఇందులో అత్పత్తి బాగా ప్రారంభమైతే పాలకు 3 కోట్లరూపాలదాన్నన విదేశీద్రవ్యం కలిసివస్తుందని శ్రీ థామస్ వివరం చేశారు

దురాక్రమణ జరవకపోవడం, సహజీవన సిద్ధాంతాన్ని నమ్మడం, అహింసను పాటించడం,—ఇవి బలహీనమైన, అశక్తమైన విధానాలు కావని, మనదేశంమీద ఎవరైనా దురాక్రమణచేస్తే, దేశపు సరిహద్దులను, దేశం యొక్క గౌరవ ప్రతిష్ఠలను కాపాడుకొనడం మనబాధ్యత అనికూడా శ్రీ థామస్ చెప్పారు.

ఈ కర్మాగారంలో ముఖ్యమైన ప్రేలుడు ద్రవ్యాల్లో ఇంకా ముఖ్యమైన ఇతర సామగ్రులు ఉత్పత్తి కాకలవని, ఇప్పుడు వున్న ప్రేలుడు ద్రవ్యాలవంటి ద్రవ్యాలనేగాక, కొత్తరకాల ద్రవ్యాలను "ప్రొపెలెంట్ల"ను ఇది తయారు చేస్తుందని శ్రీ థామస్ చెప్పారు. (వస్తుతః ఈ కొత్త రకం పదార్థాలను ఇప్పుడు మనం విదేశాలనుంచి తెప్పించుకుంటున్నా మన్నారు.

అత్యవసర పరిస్థితి ఏర్పడిన అనంతరం అరు ఆర్డినెన్సు కర్మాగారాలను వెనకొల్పుదామని అనుకొన్నామని, అయితే ఈ ఫ్యాక్టరీను వెనకొల్పడానికి విదేశీ ద్రవ్యపు పెట్టుబడులు అధికంగా అవసరమయ్యే ఎత్తు తటస్థమైనందువల్ల ప్రేలుడు పదార్థాలను నిల్వ చేసుకొడానికి ఈ ద్రవ్యాన్ని వినియోగించి దేశం యొక్క రక్షణ సమర్థత, సంసిద్ధత ఏరీతిగా బద్రతివకుండా చూచుకొనడం మంచిదని తోచిందని, మిగిలిన విదేశీ ద్రవ్యంతో ఇతర రంగాలలో రక్షణ ఉత్పత్తిని అధికం చేసుకొనడం యోగ్యం అనిపించిందని శ్రీ థామస్ చెప్పారు.

కంట్రోళ్లు పని చేస్తున్న తీరు

పలహాసంఘంలో టి. టి. కె. వివరణ

న్యూఢిల్లీ, డిశంబర్ 19: "కంట్రోళ్లు పనిచేస్తున్న తీరును తరుచు ప్రభుత్వ పరిశీలిస్తూనే వున్నది. ఉత్పత్తికి లేక సరఫరాకి అవి భంగం కలిగించిన సందర్భాలలో వాటిని ప్రభుత్వం తొలగిస్తూనే వున్నది. కఠినంచేయాల్సినచోట-ఉదా: వస్త్రం విషయంలో—చేస్తూనే వున్నది," అని ఆర్థిక పలహాసంఘం సమావేశంలో ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చెప్పారు.

శ్రీ కృష్ణమాచారి ఇంకా ఇలా అన్నారు.

"మనకు పెట్టుబడులు, విదేశీద్రవ్యం తక్కువ. కనుక విదేశాలలో పెట్టుబడి పెట్టడం అంతగా ప్రభుత్వం అనుమతించదు. అయితే దేశంనుంచి యంత్రాలు, పరికరాలు, వలటివి సరఫరాచేయవచ్చు. లేదా వాటాలు కొన్నప్పుడు పెట్టుబడులు పెట్టవచ్చు. అది కూడా ఆ పెట్టుబడిపై డివిడెండు ఆకర్షణీయంగావుంటేనే అనుమతి లభిస్తుంది. పైగా మనం తయారుచేసిన విడిభాగాలు, ముడి పదార్థాలు, ఎగుమతికావాలి."

"భారతీయ పెట్టుబడులు విదేశాలలో సాధారణంగా సంయుక్త పెట్టుబడులలో భాగంగా వుంటాయి. మామూలుగా ఈ క్విటీవాటాల రూపంలో వుంటాయి. పైగా ఒకవేళ అప్పు కావలసిన ఆ అప్పు మనదేశంనుంచి సరుకుల సమ్మయికిమాత్రమే వినియోగపడేట్లు షరతు పెట్టాం. మనకుండే విదేశీద్రవ్యం ఇబ్బందుల వల్ల రొక్కం బదలాయింపు రూపకంగా విదేశాలలో పెట్టుబడులు పెట్టడాన్ని ప్రభుత్వం ఆమోదించలేకుండా వున్నది. అయితే కంపెనీ ఏర్పాటు వగైరావనుల నిమిత్తం ప్రారంభ ఖర్చులకుగాను కొద్దిగా విదేశీద్రవ్యాన్ని విడుదల చేయడానికి అంగీకరిస్తున్నాం. ఫలానాదేశాలలో పెట్టుబడులు అనుమతించబడగలవన్న జాబితా ఏదీ తయారు చేయలేదు. మనకు లభించగల డివిడెంటును వూహించుకుని మాత్రమే ఆయాదేశాల విషయంలో అనుమతిస్తున్నాం. ఇప్పటి వరకు మందులు; కుట్టుయంత్రాలు, సైకిళ్లు, వస్త్రాలు, ట్రాయిలర్లు,ఉక్కుసామగ్రి, రేజరు బ్లేడ్లు, వంకాలు, తేలిక రకం ఇంజనీరింగు సామాన్లు ఈ పరిశ్రమల గురించే ప్రతిపాదనలు వచ్చాయి."

"ఇక విదేశీ ప్రయాణాల సంగతి కొన్నిరకాల కోర్సులలో చేరదలచే విద్యార్థులకు విదేశీద్రవ్యం విడుదల చేస్తున్నాం. హజ్ యాత్రకు కూడా మంజూరు చేస్తున్నాం. వైద్య చికిత్సలకు అనుమతిస్తున్నాం. అలాగే వ్యాపార అవసరాలకుగాని అధికార హోదాలో వెడుతున్నప్పుడుగాని విడుదలచేస్తూనే వున్నాం. పార్లమెంటు సభ్యులు విదేశాలలో వున్నప్పుడు రోజుకు రు 100 చొప్పున మంజూరు చేయబడుతున్నది. బిల్లు పార్లమెంటు సభ్యత్వ కాలంలో 60 రోజుల వరకు విదేశీద్రవ్యం ఇస్తూవున్నాం. అయితే దీనిని పరిశీలిక ప్రవేశ రోజులుగా విభజించి ఒక ఏడాదిలో వాడుకోవడానికి అనుమతిస్తున్నాం. మిగిలిందీ తరువాత వాడుకోవచ్చు.".

ఆహారోత్పత్తిగృహాలకల్పనలో ఇంజనీర్ల గురుతర బాధ్యత

భారత ఇంజనీర్ల సంస్థ మదరాసు కేంద్రం 42 వ వార్షికసభలో మంత్రి మజీద్ హితవు

మదరాసు, డిశంబరు 19: సామ్యవాద సమాజ స్థాపనకు దేశం పురోగమిస్తున్న ఈ తరుణంలో ప్రజల అవసరాలను ముఖ్యంగా ఆహార, నివాసాలు—కల్పించటంలో ఇంజనీర్లు నిర్వహించవలసిఉన్న ప్రముఖ బాధ్యతను గురించి మదరాసు మంత్రి శ్రీ మజీద్, ఇంజనీర్ల సంస్థ మదరాసు కేంద్రం అధ్యక్షుడు శ్రీ ఎన్. మహాలింగం ఉద్ఘాటించారు.

వ్యవసాయ రంగంలో నిటివసరులాంటి వివిధ ప్రాజెక్టుల నిర్మాణంద్వారా గ్రామీణ అభ్యున్నతికి దేశంయొక్క స్వయం సమృద్ధికి ఇంజనీర్లతోడ్పాటు అత్యావశ్యకమని స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఎస్. ఎం. పి. మజీద్, విన్నసాయంత్రం చేపాక్‌లోని ఇంజనీర్ల సంస్థ భవనంవద్ద మదరాసు ఇంజనీర్ల కేంద్రం 42 వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ నొక్కి చెప్పారు. శ్రీ మహాలింగం చేసిన వివిధ సూచనలకు ప్రభుత్వం పరిశీలిస్తుందని గూడా ఆయన హామీయిచ్చారు.

మూడవ సంవత్సరానికి భారత ఇంజనీర్ల సంస్థ మదరాసు కేంద్రం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికఅయిన ప్రముఖపారిశ్రామిక వేత్త శాసనసభ్యుడు శ్రీ ఎన్. మహాలింగం దేశం యొక్క ప్రణాళిక బద్ధమైన పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధి కృషిలో ఇంజనీర్ల పాత్రనుగురించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చెక్కు సూచనలు చేశారు.

ప్రణాళికా నిర్దేశాలు రూపొందించే కార్యక్రమాలను నిర్వహించి జయప్రదంగా ముగించేది ఇంజనీర్లేనని చెపుతూ యీప్రణాళికానిర్దేశాలు. పరిపాలనా నిర్వాహకులు, కొన్ని కొన్ని సందర్భాలలో ఊహించలేని చిక్కు సమస్యలను పరిష్కరించటంలో, అనుభవ పూర్వకమైన తమ సలహాలు, సూచనల నిచ్చి ఇంజనీర్లు తోడ్పడవలసి ఉన్నదని శ్రీ మహాలింగం చెప్పారు. అటు వృత్తిలోను, యిటు పరిపాలనా నిర్వహణలోను అద్భుతమైన ప్రతిభా సామర్థ్యాలను ప్రదర్శించిన డా. మోక్షగుండం విశ్వేశ్వరయ్య, డా. కె. ఎల్. రావు ఆచార్య ధాకర్‌లాంటి ప్రముఖ ఇంజనీర్లను ఆయన ప్రస్తావించారు.

పట్టణ అభివృద్ధి సమస్యను ప్రస్తావించి, వారసత్వ రీత్యాగాని, సునిశితమైన ఆలోచనతో పెట్టుబడి పెట్టటం ద్వారాగాని సువిశాలమైన పట్టణ భూములపై స్వత్వం పంపిణీచేసిన పలువురు వ్యక్తులు, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల సమీపంలోని భూముల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న యీ రోజుల్లో విసమెత్తు శ్రమలేకుండా అనార్జిత ఆదాయాలను కొల్లలుగా గడిస్తున్నారని తగు పరిహారాన్నియిచ్చి ప్రభుత్వం అలాంటి భూములను గుత్తకు తీసుకువేపక్షంలో అదనపు పన్నుల ద్వారా ద్రవ్యాన్ని సేకరించవలసిన అవసరం లేకుండా సువిశాల ప్రాతిపదికపై పట్టణ అభివృద్ధి పథకాలను నిర్వహించటం సాధ్యం కాగలదని ఆయన చెప్పారు. వివిధ అభివృద్ధి ఖర్చులను గణించేటట్లయితే ఒక గ్రాండు ధర రు 4 వేలు పడుతుందనీ, ప్రభుత్వం పట్టణ భూములను సంఘపరంచేసి భూమి సరిహారం రెటుకు పట్టబద్ధంమాత్రం చేయవలసి ఉన్నదనీ అధ్యక్షుడు సూచించారు. అప్పుడు స్వంతశ్రమ కట్టుకొవడంచిన వారికి వినాసాలు ఏర్పడగలవన్నారు.

ఇంజనీర్లకు ఐ. ఏ. ఎస్. హోదా

అమెరికా, రష్యాలాంటి దేశాల్లో సాంకేతిక అభివృద్ధికి సంబంధించిన పాలక పదవుల్లో 40 శాతం, నిపుణులు నిర్వహిస్తూ ఉండటం వల్లనే అదేశాలు, సత్వర పురోభివృద్ధి సాధించగలుగుతున్నాయని శ్రీ మహాలింగం తెలిపారు. ఇంజనీరింగ్ వృత్తిని 'అసోసియేట్' చేయటానికిగాను వెనుకటి 'ఎఫ్ ఇ. కేడర్'ను పునరుద్ధరించటం మాత్రమేకాక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల హోదా గలిగిన అనుభవజ్ఞులైన ఇంజనీర్లతో ప్రత్యేక 'ఐ. ఏ. ఎస్. కేడర్'ను గూడా వ్యవస్థీకరించటం అవసరమని అధ్యక్షుడు సూచించారు.

యాంత్రిక వ్యవసాయం గిట్టుబాటు కావాలన్నట్ల యితే 'డీజిల్ ఆయిల్'ను చౌకధరకు లభించజేయవలసి వుంటుందన్నారు.

మదరాసువద్ద సాంకేతిక విశ్వ విద్యాలయం

ప్రభుత్వం కోయంబత్తూర్ వద్ద సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని స్థాపించ దలచినందుకు సాన్నాం తెలుపుతూ, మదరాసు, కోయంబత్తూర్‌ల వద్ద రెండు సాంకేతిక విశ్వ విద్యాలయాలను వెంకొల్పటానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొనగలదవే ఆశిస్తున్నానన్నారు.

భారత ఇంజనీర్లు, అభివృద్ధిచెందిన దేశాల్లో ఏటా ఏర్పాటవుతూ ఉండే ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రదర్శనలను దర్శించి, అత్యంత ప్రయోజనకరమైన అధునిక పరిజ్ఞానాన్ని, సాంకేతిక పద్ధతులను గ్రహించటానికి వీలుగా ప్రభుత్వం తగినంత విదేశీ ద్రవ్యాన్ని కేటాయించవలసి ఉన్నదని శ్రీ మహాలింగం చెప్పారు.

గత సంవత్సరం అధ్యక్షుడు శ్రీ జె. జి. అబ్రహాం, మంత్రితో, ఇంజనీర్లకు, విద్యార్థి ఇంజనీర్లకు ఆగస్టులో స్వాగతం చెపుతూ దేశంలోని పెద్ద ఇంజనీరింగ్ కేంద్రాల్లో మదరాసు కేంద్రం బాటిలో మొత్తం సభ్యత్వంలో మదరాసు కేంద్రానికి 12 శాతం సభ్యత్వం ఉన్నదని అయన చెప్పారు. మదరాసు కేంద్రానికి అదనపుస్థలాన్ని సేకరించి నూతన భవనాన్ని నిర్మించటానికి జరుగుతున్న కృషిని ఆయన వివరించారు.

గౌరవ కార్యదర్శి శ్రీ ఎస్. పంచనాథన్ వందన సమర్పణచేశారు.

అల్పాహారవిందు అనంతరం, ఫిలిం ప్రదర్శనతో కార్యక్రమం ఆఖరైంది.

భద్రాచలం ఉద్ధరణ సంఘం పునర్నిర్మాణం

హైదరాబాదు, డిసెంబరు 17: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ఉద్ధరణకు కొత్త సంఘాన్ని ప్రభుత్వము వారు ఏర్పాటు చేయనున్నారని తెలుస్తోంది.

ఈ సంఘంలో క్రిందివారు ఉండగలరని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తోంది.—శ్రీ గాదిరాజు జగన్నాథరాజు (తిరువరం) శ్రీ పీఠంరాజు వెంకట శేషయ్య (విజయవాడ) శ్రీ తిల్లాకుల జోలయ్య(గుంటూరు) శ్రీ తోట పలసయ్య (ఖమ్మం) శ్రీ జలగంకొండలరావు (ఖమ్మం) శ్రీ కొండవల్లి రామచంద్రరావు. శ్రీ అదుముల రామనాథశాస్త్రి (హైదరాబాద్) శ్రీ ఎస్. పి. బి. కె. సత్యనారాయణరావు, శ్రీ టి. వీరరాఘవులు శ్రీ దయానంద సరస్వతి (అడ్వకేటు) గారలు పాత ప్రమాణాలప్రకారమే దేవాలయ పునర్నిర్మాణము చేయడము ఈ కొత్త సంఘం చేయవలసిన పనిగా ఉంది.

దేవాలయ మంత్రి ఈ 23, 24 తేదీలలో భద్రాచలం వెళ్లి అక్కడ పరిస్థితిని స్వయంగా తెలుసుకొని ముందు కర్తవ్యాన్ని నిర్ణయిస్తారు.

సైనిక బల ప్రయోగం

రాష్ట్రపతి వివరణ

నసీరాబాద్, డిశంబరు 19: దౌష్ట్యం అన్నది తాత్విక మైన సామమార్గాలద్వారా అదుపులోకి రానప్పుడు, భారతదేశం సైనిక బల ప్రయోగాన్ని వినియోగించడంలో దోషం లేదని, అది సమర్థనీయం అవుతుందని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు ఇచ్చట విశదం చేశారు.

తాత్వికపు విలువలలో, ఆధ్యాత్మికపు విలువలలో మనదేశం గర్వాన్నిపొందుతూ వచ్చింది. అయితే ఈ తాత్విక శక్తితో దుర్మార్గాన్ని, దౌష్ట్యాన్ని, చెడ్డను మనం ప్రతిఘటించలేక పోయినప్పుడు, అప్పుడు మనం సైనిక బలాన్ని, శక్తి ఉపయోగించక తప్పదు." అన్నారు.

భారతసైన్యం తాలూకు గ్రెనేడియర్స్ రెజిమెంటుకు "నూతన వర్ణాలను" ప్రసాదిస్తూ రాష్ట్రపతి ఈ మాటలు చెప్పారు.

"సైనిక బలాన్ని ఉపయోగించడంలో మనం తప్ప ఏమి చెయ్యడంలేదు. క్రూరకర్మలకు ఒడిగట్టడంలేదు. సంప్రదాయ విరుద్ధమైనవేవి దేనినీ చేయడంలేదు. మనశాస్త్రాలే ఇందుకు అంగీకరిస్తున్నాయి. విధిగా నిర్వహిస్తున్నాయి," అన్నారు.

స్వర్ణనియంత్రణం సత్ఫలితాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 19: రెండు సంవత్సరాలక్రితం అమలు చేయబడిన స్వర్ణనియంత్రణ నియమావళి కొన్ని సత్ఫలితాలను సాధించింది. ఇటీవలి సంవత్సరాలలో క్రమంగా పెరుగుతూవచ్చిన బంగారంధర 1963లో, 1964 తొలిప్రాంతంలో ఈ నియమావళి రాకముందునాటికన్నా బాగా తక్కువకు వచ్చింది ని, ఏటా బంగారంలో వ్యాపారుల టర్న్ ఓవర్ కూడా బాగా తగ్గిందని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

అంతర్జాతీయ ద్రవ్యనిధి అధికారులు వాటిని సమర్థిస్తున్నది. ఈ నిధి తాలూకు వార్షిక నివేదిక ఈ విషయాలను వెల్లడి చేసింది.

కేమెల్ ఇంకు

తలనెప్పిని తరమండి

తలనెప్పులు, జలుబు, ఫ్లూ, జ్వరము, కండరముల నెప్పులకు ఆల్పిడ్ బిళ్ళలు బహు త్వరితంగా పనిచేస్తాయి. సేవించిన వెంటనే దుష్ఫలితములను అరికట్టి ఆల్పిడ్ తన శక్తితో బాధను నివారిస్తుంది. నెప్పులను త్వరితంగా శేషరహితం చేయుటానికి రెండు ఆల్పిడ్ బిళ్ళలు చాలు.

ఆల్పిడ్‌లో 5 శక్తిగలమందులున్నవి

ఆల్పిడ్

బెంగాల్ ఇమ్యూనిటీవారి వస్తువు.

ఆరోగ్యము మరియు సంతోషము కొరకై

మీ కుటుంబమును నియంత్రణము గావించండి

మీ కుటుంబ నియంత్రణ కొరకు ఉచిత సలహా మరియు వివరములకు మీ సమీపమున గల,

కుటుంబ నియంత్రణ కేంద్రమును దర్శించండి.

చిన్న కుటుంబమే సంతోషకరమైన కుటుంబము. దీనిని మరవ కండి!

DA 64/62

శ్రీలంక-భారత్ ఒడంబడిక అమలుకు ఏర్పాట్లు

ఉద్యోగులచర్చల్లో చాలాఅంశాలపై ఏకాభిప్రాయం

కొలంబో, డిసెంబరు 19: శ్రీ లంకలోని భారతీయ సంతతి పౌరస్వత్వం పై ఉభయదేశాలూ చేసుకొని వున్న ఒడంబడిక అమలుకు సంబంధించి రెండు దేశాల ఉద్యోగులు గత మంగళవారం నుంచీ జరుపుతున్న సంప్రతింపులు ముగిశాయి.

చాలా అంశాలపై వారు ఏకాభిప్రాయానికి రాగలిగారు. ఆ నిర్ణయాలు, ఉభయ ప్రభుత్వాల ఆమోదం పొందటంలో అమలులో పెట్టబడతాయి.

ఈ సంప్రతింపులలో ఉభయ పక్షాలూ ప్రస్తావించిన కొన్ని అంశాలపై చర్చ, దరిమిలా కొనసాగుతుంది.

పరస్పరావగాహన కుదిరిన అంశాలలో ముఖ్యమైనవి: ఒడంబడిక క్రిందికి వచ్చేవారినుంచి ఏ పౌరస్వత్వం కోరేదీ తెలుపుతూ దరఖాస్తులు ఆహ్వానించాలి. శ్రీలంక పౌరస్వత్వం ఇవ్వబడేవారి పేర్లతో ఒక రిజిస్టరూ, భారత పౌరస్వత్వం ఇచ్చి, వదిలివేయబడేవారి పేర్లతో ఒక రిజిస్టరూ తయారుచేసేందుకు సాధ్యమైనంత త్వరలో చర్యతీసుకోవాలి.

ఆయాదేశాల పౌర స్వత్వాలకు కోరి, పొందినవారి జాబితాలను ఒక ప్రభుత్వానికి ఇంకొక ప్రభుత్వం అప్పటప్పుడు అందచేస్తూ వుండాలి.

పోతే, శ్రీ లంక పార్లమెంటు రద్దు అయినందున, శ్రీ లంక పౌర స్వత్వం ఇవ్వటానికి శాసనం చేయటం ఏప్రిల్ వరకూ సాధ్యంకాదు కనుక, ఇక్కడినుంచి భారతదేశం వెళ్లి పోవలసిన

రాష్ట్ర వార్తలు

ఏలూరు లో పన్నుల మార్పులు

ఏలూరు సబ్-జడ్జీ తీర్పు

ఏలూరు, డిసెంబరు 11: 1961లో ఏలూరు పురపాలకసంఘంవారు చేసిన పన్నుల మార్పులు చెల్లనివి పన్నుల చెల్లింపుదార్ల సంఘంవారు చేసినదావాపై బిల్లామునసలు గారిచ్చిన తీర్పుమీద పురపాలకసంఘంవారు దాఖలుచేసిన అప్పీలుకు అంగీకరిస్తూ, ఏలూరు సబ్‌జడ్జి (శ్రీ బి. వెంకటరమణ గతబుధవారం తీర్పుచెప్పారు.

శ్రీ జడ్జీగారు తమ తీర్పులో, ఈ పన్నుల మార్పుల విషయమై ఎట్టలలోని 354 సెక్షనులో పన్ను చెల్లింపుదార్లకు, అనవసరమైన రక్షణలు కల్పించబడినవన్నారు. ఈ మార్పులవిషయమై పన్ను చెల్లింపుదారులు యిదివరలో ఎట్టి దరఖాస్తులు చేసియుండక పోయినా, కొంతవరకూచేసి, తరువాత మానివేసినా, ఈ తీర్పు చెప్పబడిన మూడు మాసములలోగా తిరిగి దరఖాస్తులు చేసికొనుటకు హక్కుఉందుననీ, ఆ విధంగా వచ్చేదరఖాస్తులు పన్నింటిని, పురపాలక సంఘాధికారులు చట్టం ప్రకారం, యిదివరలో నిర్ణీతమైన పద్ధతుల ప్రకారం తీర్మానం చేయాలనీ ఆదేశించారు.

ఈ అప్పీలులో పురపాలకసంఘం తరఫున శ్రీవతి శేషగిరిరావుగారు, పన్నుచెల్లింపుదార్ల సంఘంతరఫున శ్రీ నందిరాజ రామారావు శ్రీ దేవరకొండ శివకుమారశాస్త్రి శ్రీ డి. ఆర్. సుబ్రహ్మణ్యంగారలు వనిచేశారు. (స్వ. వి.)

పిఠాపురంలో నాటక నాటికల ప్రదర్శన

శ్రీ సూర్యరాయ ఆర్ట్స్ వారు గత నెల 29 రాత్రి "రాజీవం" (నాటిక) "కీర్తి శేషులు" (నాటకం) కడు రమ్యంగా ప్రదర్శించి ప్రేక్షకుల మెప్పు పొందారు. సుమారు రెండు వేల మంది ప్రేక్షకులు ప్రదర్శనలను చూచి ఆనందించారు.

మానవుని విలాపానికి దుర్మార్గునికి గురియై అంధకారంలో బాధతో, లోగంతో జీవితయాత్రను ముగించే హీన మానవ దీనగాథ "రాజీవం". శ్రీ కుమార్ లైటింగ్ ఎఫెక్ట్స్ చల్లని రంగులతో, సహజంగా ప్రదర్శింపబడిన సంధ్యారుణపు ఆకాశదృశ్యం ప్రేక్షకుల కనుల మిరుమిట్లు గొలుపు మెరుపులు, తుపాను జడులు, మంటలు ముఖ్య నుంచి సమవర్తి ఆవిర్భావం— ప్రేక్షకులు ఆశ్చర్యచకితులను చేసినవి.

తరువాత శ్రీ రాప గోపాలరావు దర్శకత్వాన ప్రజల మన్ననలను పొంది "శ్రీ సూర్యరాయ ఆర్ట్స్" వారి "కీర్తి శేషులు" నాటకం ప్రశంసనీయంగా ప్రదర్శింపబడినవి. మురారిగా శ్రీ గోపాలరావు, బాబూరావుగా శ్రీ ఎం. ఎస్. శ్రీయుతులు మురళి, పద్మాది, వరహాలరావు, వరహాలు, భాస్కరరావు, ఆచార్య, చంద్రబాబు, కుమార స్వామి, మబ్బరాజు, శాంతారాం, అందరూ ప్రతిభావంతంగాను, ప్రశంసనీయంగాను నటించారు.

తాడేపల్లిగూడెంలో హరికథా సమ్మేళనలు

తాడేపల్లిగూడెం, డిశంబర్ 5: ఈనెల 27 వ తేదీ మొదలు జనవరి 2 వ తేదీ వరకు తాడేపల్లిగూడెంలో శివాలయము వద్ద ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ వారి ఆధ్వర్యమున స్థానిక సాంస్కృతి కళా క్షేత్రంవారి సహకారముతో "హరి కథాపితామహ" శ్రీ ఆదిబట్ల నారాయణదాస శత జయంతి మహోత్సవ కథా సమ్మేళనములు వైభవముగా జరుపు విశ్వయింపబడినదని ఆహ్వాన సంఘం కన్వీనర్ తెలియజేస్తున్నారు.

రంగపురంలో ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం

అంబాజీపేట, డిశంబరు 2: అమలాపురం పంచాయతీసమితికి చెందిన రంగాపురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి సమితి ఉపాధ్యక్షుడు శ్రీ దంటులూరి వరాహ వెంకట లక్ష్మీనరసింహరాజు ప్రారంభోత్సవం జరిపారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ భూపతి రాజు రామరాజు అతిథులకు స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సమితి అధ్యక్షుడు శ్రీ బొమ్మిడి సాహెబ్‌వాయ్డు అధ్యక్షత వహించారు. బి. డి. వో. శ్రీ రుద్రరాజు వెంకటసూర్యనారాయణరాజు, శ్రీ నడింపల్లి రామభద్రరాజు, శ్రీ పెనుమర్తి సత్యనారాయణరాజు, డా. ఈశ్వరరావుగార్లు ప్రసంగించారు. ఆరోగ్యకేంద్రానికి కావలసిన పనిముట్టు గ్రామస్థులు విరాళాలు ఇవ్వగా (స్వ. వి.)

పైర్రేటు వ్యాపారుల బియ్యం నిల్వలు

బళ్లారి, డిశంబర్ 18: నల్లబియ్యం వ్యాపారం చేసే పైర్రేటు వ్యాపారులు లాభాపేక్షతో బియ్యాన్ని నిల్వలను మానం తగ్గితే వారి వద్ద నిల్వలను స్వాధీనం చేయగలందిగా వారిని కోరడం జరుగుతుందని డివిజనల్ మేజిస్ట్రేట్ శ్రీ డి. ఎస్. రాఘవేంద్రాచార్ నిన్న విలేకరులకు చెప్పారు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Krdha krishna at The Andhra Patrika Press, 6&7 Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras. 29766 29767&21747:Hyderabad:4270,

సమగ్ర మంచినీటిపథకం అమలు

అప్పనవీడు పంచాయతీ తీర్మానం

హనుమాన్ జంక్షన్, డిశంబర్ 16: 60 వేల రూపాయల ఖర్చుతో, పెద్దపాడు పంచాయతీసమితి సహకారంతో, సమగ్ర మంచి నీటి పథకంను అమలుజరుపుటకు అప్పనవీడు పంచాయితీవారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ పథకం అమలు విషయంలో స్థానిక పంచాయితీ అధ్యక్షులు శ్రీ పాటోలు వెంకటస్వామి ప్రత్యేక శ్రద్ధచూపుతున్నారు. ఆయన వ్రాతికా విలేకరులతో మాట్లాడుతూ హనుమాన్ జంక్షన్ 3 పంచాయితీలకు చెందినది కావటంవలన పెదపాడు, జంక్షన్. మోపూరు జంక్షన్ అప్పనవీడు జంక్షన్‌లు మొత్తం మూడు పంచాయితీలు కలసి 2 లక్షల రూపాయల పథకం చేబట్టనచో సెంటర్‌లో మంచి నీటికి కొరత ఉండదని అన్నారు.

కాకినాడ కబ్ మాస్టర్ల శిక్షణ శిబిరం

కాకినాడ, డిసెంబర్ 14: కాకినాడ సూర్యనగర్‌లో నడుపబడుచున్న కబ్బు-మాస్టర్ల శిక్షణశిబిరము నిన్నటితో సమాప్తమయింది. డిప్యూటీస్టేటు అర్గనైజింగ్ కమిషనరు శిబిరాధిపతి శ్రీ కె. ఆర్. ప్రసాద్ శిబిరముయొక్క ఉద్దేశ్యములు వివరించారు. శిబిరవాసులు తాము నేర్చుకున్న వివిధ అంశాలను ప్రదర్శించి కబ్బింగ్ స్కౌటు ఉద్యమానికి పునాదియనీ, ఉత్తమపౌరులుగా రయారయ్యే సాధనమనీ శ్రీ దంటు భాస్కరరావు (ఎం.ఎల్.ఏ) చెప్పారు. ఉదయవాణి సంపాదకులు శ్రీ తల్లాప్రగడ రామచంద్రరావు శిబిరవాసులను, శిబిరాధిపతిని అభినందించారు. (స్వ. వి.)

ప॥ గోదావరిజిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్ డైరెక్టర్ల ఎన్నికలు

ఏలూరు, డిశంబరు 7: పశ్చిమగోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్‌కు డైరెక్టర్లుగా వ్యక్తి వాటాదార్ల తరఫున ఎన్నుకోవలసిన 3 స్థానాలకు శ్రీయుతులు కొమ్మారెడ్డి సూర్యనారాయణ, డి. సత్యనారాయణమూర్తి, నడింపల్లి విశ్వనాథ రాజగార్లు, సహకార సంఘాల తరఫున ఎన్నుకోవలసిన 3 స్థానాలకు శ్రీయుతులు దాట్ల బలరామరాజు, వట్టి వెంకటరంగ పార్థసారధి, మాగంటి రాఘవేంద్రరావుగార్లు మాత్రము అభ్యర్థిత్వ పత్రాలను దాఖల్ చేసినారు. అందుచేత వీరు 6 గురు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పరిగణింపబడ వచ్చునని తెలుస్తోంది. అధికారికంగా ఎన్నిక యీనెల 15 వ తేదీన జరుపబడుతుంది. ఆరోజునే తాలూకా మార్కెటింగ్ సొసైటీల తరఫున ఎన్నుకోవలసిన 3 స్థానాలకు శ్రీయుతులు గారపాటి చిన కనకయ్య, ఎం. కృష్ణారావు, జవ్వాది లక్ష్మయ్యనాయుడు, చింతలపాటి మూర్తిరాజు, జి. వి. నాగేశ్వరరావు, ఎం. సోమేశ్వరరావుగార్లు ఆధ్యర్థిత్వ పత్రాలను దాఖల్‌చేసి వున్నారు. (స్వ. వి.)

తెనాలితాలూకా బూతుమల్లి గ్రామంలో ఈనెల 12 వ తేదీన ప్రాథమిక పాఠశాల భవననిర్మాణానికి మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. ఇందులో (శ్రీ మేడూరి నాగేశ్వరరావు; శ్రీ ఘంటారామకృష్ణయ్య, శ్రీ యేలూరి సుబ్బారావు ప్రభృతులను చూడవచ్చు.

బూతుమల్లి గ్రామానికి మంచినీటి పథకం

అమలు ప్రారంభం: పాఠశాల భవనానికి మంత్రి శ్రీ ఆలపాటిచే శంకుస్థాపన

తెనాలి, డిశంబరు 16: తెనాలి సమితికి చెందిన బూతుమల్లి గ్రామంలో పంచాయతీ బోర్డు వారి యాజమాన్యమునకు 25 వేల ఖర్చుతో అమలు జరుపదలచిన మంచినీటి సరఫరా పథకమునకు గుంటూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు గత ఆదివారం శంకుస్థాపన చేశారు.

ఆదిగ్రామంలో ఆదేరోజున ప్రాథమిక పాఠశాల నూతన భవననిర్మాణానికి మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగి సభకు అమృతలూరు సమితి అధ్యక్షుడు శ్రీ జొన్నకూటి ఆదినారాయణ అధ్యక్షత వహించారు. గ్రామ ప్రజలు మంత్రి శ్రీ ఆలపాటిని, శ్రీ మేడూరి నాగేశ్వర రావుగార్లను పూలరథంపై గూర్చుండబెట్టి వీధులలో ఊరేగింపు జరిపారు. వారితోపుటికి, తెనాలి సమితి అధ్యక్షుడు శ్రీ ఘంటా రామకృష్ణయ్య, శుచుని సమితి అధ్యక్షుడు శ్రీ లంకెరెడ్డి చినపాపిరెడ్డి గార్లకు పంచాయతీ తరఫున పుష్పగుచ్ఛాలు సమర్పించబడినవి. మంత్రి శ్రీ ఆలపాటికి, శ్రీ మేడూరి నాగేశ్వరరావుకు బూతుమల్లి పంచాయతీ తరఫున శ్రీ యేలూరు జగన్మోహనరావు సన్మానపత్రములు చదివి సమర్పించారు.

అనంతరం మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య మాట్లాడుతూ, ప్రతి బాలునికి, బాలికకు విద్యనేర్పే బాధ్యత ప్రభుత్వంపై వున్నదన్నారు. బాలబాలికలకు ప్రాథమిక విద్య మంచి భాషలో నేర్పేవిధానం మనం చేబట్టాలన్నారు. సంస్కృత భాషను, చక్కని తెనుగును నేర్పేవిధానం మనం ఆలోచిస్తే ఎంతో విజ్ఞానం, అభివృద్ధి కలుగుతుందన్నారు.

శ్రీ మేడూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచినీటి వసతి, విద్యా సౌకర్యాలు గ్రామాలకు అవసరమన్నారు.

స్థానిక రైతు ప్రముఖులు శ్రీ మాదినేని సత్యనారాయణ పాఠశాల భవన నిర్మాణానికి రు 5 వేలు విరాళంగా యిచ్చారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ యేలూరు సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

చినరావూరు, దేవీ చౌకు, నరేంద్రకాలనీ, మార్కెట్ ఓవర్ బ్రిడ్జి మొదలైన వాటిని మంత్రి సందర్శించారు.

వేదపండితులకు సత్కారం

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు తెనాలిలోని శ్రీ రామతింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన సందర్భంగా, వేదపండితులకు ఫల పుష్ప దక్షిణ తాంబూలము లోసంగి వారిని సత్కరించారు.

వడిశలూరు శ్రీత్రిపురాంబట్ల వీరరాఘవస్వామి, శ్రీ వాజపేయాజుల వేంకటేశ్వర శాస్త్రి ప్రభృతులు—ప్రాచీన వేదసంస్కృతిని పునరుద్ధరించి వేద ధర్మమును కాపాడవలసినదిగా మంత్రిగారికి విజ్ఞప్తి చేశారు.

మంత్రిగారు రాగానే వారికి బ్రాహ్మణులంతా పూర్ణకుంభముతో స్వాగతం చెప్పారు. ఆలయ ధర్మకర్త శ్రీ పుటిపాటి వేంకటేశ్వర్లు మంత్రిగారిని పూలమాలాలంకృతుని చేశారు.

ట్రాఫిక్ లెక్కలు తీయించాలి

బస్సుప్రయాణికుల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, డిశంబరు 16: ఆంధ్రప్రదేశ్ బస్సు ప్రయాణికుల సంఘ కార్యవర్గ సమావేశం నిన్న 10 వ తేదీన యిక్కడ సమావేశమై, రాష్ట్రంలోని ఆర్. టి. ఓ. ల చేత ట్రాఫిక్ లెక్కలు తీయించి, ఆ లెక్కల ఆధారంగా, రద్దీగల అన్ని రూట్లలోను బస్సులను పెంచునట్లుగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

హైదరాబాద్, సికింద్రాబాద్‌లను చుట్టుపట్ల పరిసర గ్రామాలతో కలుపుతూ 'సిటీ రూట్లు' వేయాలని, జంటనగరాల రైలుస్టేషన్లలో టాక్సీలు ఏర్పాటుచేయించవలసిందిగాను ఆర్. టి. సి. వారిని కోరుతూ తీర్మానించారు.

మెరైన్ ఇంజనీరింగ్ కోర్సు

వచ్చే ఏడాదినుంచి ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఆరంభం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, డిశంబరు 13: 1965-66 సంవత్సరం నుంచి ఇంజినీరింగ్‌లో నౌకా విభాగంలో డిగ్రీకోర్సు (మెరీన్ ఇంజినీరింగ్) కూడా ప్రారంభించాలని ఆంధ్ర విశ్వ విద్యాలయం సెనెట్‌వారు తీర్మానించి, ఇందుకు అవసరమైన సొమ్ము కూడా మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన ప్రాథమిక చర్యలు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలనుంచి సహాయం రాబట్టే కృషి కొనసాగించడానికి నిర్ణయించారు.

వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎ. ఎల్. నారాయణ అధ్యక్షతను జరిగిన సెనెట్ సమావేశంలో డాక్టర్ లక్కరాజు సుబ్బారావుగారు ఇందుకు సంబంధించిన అనధికార తీర్మానాన్ని ప్రతిపాదించారు. భారత నౌకా వాణిజ్య సంస్థ అధ్యక్షుడు శ్రీ రఘునాథసింగ్, ఈ విభాగానికి అవసరమైన ఆర్థిక సహాయం అభివృద్ధి చేయడానికి వాగ్దానం చేశారని వైస్-ఛాన్సలర్ సెనెట్ సభ్యులకు తెలియచేశారు. అందువల్లనే వచ్చే ఏడాదినుంచి ఇంజినీరింగ్ కాలేజీలో ఈ విభాగాన్ని ప్రారంభించ వచ్చుననే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వంవారు 1963-64 లో కెమికల్ ఇంజినీరింగ్ రూ. 150,000 లు, ఇంజనీరింగ్ కాలేజికి రెండులక్షలు తాత్కాలికగ్రాంటుగా మంజూరుచేశారు.

ప్రధాని శ్రీ నెహ్రూ కళా ప్రపూర్ణ శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు, మాజీ-సభ్యుడు శ్రీ ఎన్. సి. కృష్ణయ్యగార్లు మృతికి సంతాపం తెలియజేస్తూ సెనెట్‌వారు ముందుగా తీర్మానాలు చేశారు. సెనెట్‌నుంచి సిండికేటుకు సభ్యులుగా శ్రీయుతులు ఎన్. ఆర్. వై. రామకృష్ణ ప్రసాద్, డాక్టర్ టి. కనకరాజు, కె. సర్వేశ్వరశాస్త్రి, డాక్టర్ ఎం. ఎస్. శాస్త్రి, కె. శ్రీరామమూర్తి (ఎం. ఎల్. ఏ) గార్లను ఎన్నుకున్నారు.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీభవిష్యత్తు లో ఏమి జరుగబోవునదిన్నీ, మీజరిగిన్న చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పం పేరున్నూ, మీరు వ్రాయులేదీ, వేళ వివరములున్నూ, సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్యగణితపద్ధతిలోనూ మేము గుణించి, మీరు కర్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయం, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, సంతానసుఖం, సంతానం, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మికధనలాభం మొదలగువానిగురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1.25 న. పై. లకు మాత్రము వి.పి. గానుంచగలం. (వి.పి. ఫార్మీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మాపూచీపైన సంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.P.) P.B. 86, JULLUNDUR CITY.

దురదలా?
అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ ఆయింట్‌మెంటు
రాస్తే మంచి గుణం ఇస్తుంది.
తామరకు పాసిన కాళ్లకుకూడా అమోఘమైనదీ
అమృతాంజన్ లిమిటెడ్. మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

వారు మీ చర్మమును చూసి మెచ్చుకుందురు...

ఆ నునుపును మీరు మెచ్చుకుందురు...

జెనిత్ స్పెషల్‌తో మీరు క్షౌరము చేసుకున్నపుడు

సొగసుగా కనిపించే మెత్తని జెనిత్ స్పెషల్ క్షౌరము వంటిది మరేదీ లేదు. అంత సుఖముగా ఇంకేదీ వుండదు. మీకు అతి నున్నటి అతిసుఖ క్షౌరములిచ్చేది జెనిత్ యొక్క రెండు వైపులాగల పదునైన వారల వల్లనే. నేడే జెనిత్ స్పెషల్ వాడి చూడండి. మంచి పనిచేసేదిమని సంతసింతురు.

జెనిత్
స్పెషల్
ZENITH SPECIAL BLADES
అతిసున్నత, అతిమెత్తని క్షౌరముకొరకు రెండు వైపులా పదునుగలది.

స్నేహితులకు నమస్కారాలు! మీ ఫిలిప్స్ రేడియో డీలరుని నేను!

ఇదుగో ఇక్కడ
ఫిలిప్స్ ఫిలెట్టా

- వెలకు మించిన రేడియో ఉత్తమరకపు ఎలక్ట్రికల్ ఔట్‌పుట్—1.6 వాటులు మంచి వాల్యూముకు.
- ప్రత్యేకంగా విధానింపబడిన 'డబ్ల్యు కోను' లౌడ్‌స్పీకరు. ఉత్తమమైన టోనల్ బాలెన్స్‌కు. బాస్ నోటులను ఉద్ధృతపరచును.
- విశిష్టంగా ప్రపంచంలో అన్ని స్టేషనులను ఆవరించుకొని ఉండును.
- అందమైన 'లో-లైన్' క్యాబినెట్టు.

ఎంతటి స్వర విశిష్టత! ఎంత మంచి పెట్టుబడి!

మోడలు: బి2సిఎ37యు ఎసి/డిసిలకు; 4 నోవల్ వాల్వులు: 3 వేవు బ్యాండులు
వెల: రూ. 245/- లు
ఎక్‌సైజ్ సుంకంతోసహా (ఇతర పన్నులదనము)

PHILIPS

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో
విశిష్టమైన శబ్దగ్రహణానికి
ఫిలిప్స్ ఆంటెన్నా
ఆదర్శమైన ఔట్ డోర్ ఏరియల్

మీ ఫిలిప్స్ రేడియో డీలరును అడగండి
సరియైన రేడియో సెట్‌ను తీసుకొని ప్రతిఫలాన్ని పొందడానికి ఇతడు మీ కెప్పుడూ సహకరించడానికి అనుమతిస్తాడు. ప్రతి ఫిలిప్స్ డీలరు దగ్గర ఫిలిప్స్ ప్యాకరీలో తర్ఫీదు పొందిన శాస్త్రజ్ఞ లుంటారు. వమ్మకమైన ఫిలిప్స్ విడిభాగాలను అమ్ముతారు.

అధికారం పొందిన ఫిలిప్స్ రేడియో వర్తకులు ఆంధ్ర

చంద్రమోహన్ అండ్ కో, ట్రంక్ రోడ్డు, కడప
సినీ ఆర్ట్ ఎంటర్‌ప్రైజెస్, రేడియో డీలర్లు, మదనపల్లి
సిటీ ఎంపోరియం, రేడియో డీలర్లు, రాష్ట్రపతి రోడ్డు, తణుకు (ప. గో. జిల్లా)
సిటీ ఎంపోరియం, పవర్‌పేట, స్టేషన్ రోడ్డు, ఏలూరు (ప. గో. జిల్లా)
కే. యస్. కోసిగి అండ్ సన్స్, చాక్ బజార్, కర్నూలు
మాడరన్ ఆటో స్టోర్సు, కాన్వెంట్ వీధి, విజయవాడ
నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ
సాయినాథన్ అండ్ కో, ట్రంక్ రోడ్డు, నెల్లూరు
వాసవి జనరల్ స్టోర్సు, పోస్టు బాక్సు నెం. 22, తిమ్మంచర్ల (పి. ఒ.) గుంటూరు
విజయ అండ్ కో, మెయిన్ రోడ్డు, గుంటూరు
వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం

విజయవాడప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధి

అవకాశాలపై ఆర్థికమంత్రి డా॥ మర్రి చెన్నారెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిశం 18: విజయవాడ ప్రాంతములో ఇంజనీరింగ్ వస్తువుల వాణిజ్యానికి, ఎగుమతికి ఇతోధికముగా సౌకర్యాలను కలుగజేసినట్లయితే పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి అవకాశమున్నదని రాష్ట్ర ఆర్థికమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

పై విషయాన్ని సమగ్రముగా పరిశీలించడానికి స్థూలరూపాన్ని యిచ్చులంశాన్ని ప్రస్తుతము అమలు జరుపవలసిన ముఖ్యకార్యక్రమాలలో చేర్చబడునని అయన హామీ యిచ్చారు.

విజయవాడ కౌంటీలు, ఇంజనీరింగ్‌సంస్థల సంఘం తృతీయ వార్షికోత్సవానికి శ్రీ చెన్నారెడ్డి ప్రారంభోత్సవముచేస్తూ, పరిశ్రమలలో కార్మికులకు శిక్షణ ఇవ్వడానికి ఇక్కడ ఒక కేంద్రాన్ని ఏర్పాటుచేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర శాసనపరిషత్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఉయ్యూరులో సెకండరీ స్థాయికి తగిన వృత్తివిద్యా శిక్షణసంస్థను ఒక దానిని ఏర్పాటు చేయాలని అయన సూచించారు.

సదస్సు ఉపాధ్యక్షుడు శ్రీ టి. టి. ప్రకాశరావు స్వాగతం చెప్పారు. శ్రీ జి. వి. చలపతి రావుగారు వందనాలర్పించారు. శ్రీయుతులు శ్రీ ఎండ్ఎబాన్, పరిశ్రమల డైరెక్టరు శ్రీ ప్రసాదరావు, ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు. నిన్న రాత్రి ఛాంబరు పరిశ్రమలవారు డా. చెన్నారెడ్డికి ప్రభుత్వ ఆర్థిక సహాయములో విందు చేశారు.

పారిశ్రామిక గోష్ఠి

డా. చెన్నారెడ్డి నిన్న ఉదయం అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో పరిశ్రమలపై ఏర్పాటైన గోష్ఠికి ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా పరిషత్‌లోని పరిశ్రమల స్థాయీ సంఘాలలో ఎందుకు పనికిరానివారు సభ్యులుగా వుంటున్నారని, ఆయా ప్రాంతాలలోని ముడి సరుకులను వినియోగించుకోవాలన్న ఆసక్తి వున్నవారే వీటిలో సభ్యులుగా వుండడము మంచిదని తాను భావిస్తున్నట్లు ఆయన అన్నారు.

రాజకీయముగా గాక సాంకేతిక, ఆర్థిక దృక్పథాలతోనే పరిశ్రమలను నెలకొల్పాని ఆయన ఉద్బోధించారు. బిల్లాలో పారిశ్రామికోత్పత్తి వస్తువుల విక్రయం హెచ్చుగా వుండడానికి వీలుగా ప్రతిజిల్లాలోను ఇటువంటి పారిశ్రామిక ప్రదర్శనను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

హైదరాబాద్‌లో కేంద్ర పారిశ్రామిక ప్రదర్శనశాలను నిర్మించడానికి ఎగ్జిబిషన్ సొసైటీ నిర్ణయించిందని. దీనితోటు విజయవాడలో ప్రాంతీయ ప్రదర్శనశాలను ఏర్పాటు చేయడం సముచితముగా వుండగలదని ఆయన తెలిపారు.

ప్రారంభంలో ఛాంబరు పరిశ్రమల సంఘం కార్యదర్శి శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యరావు స్వాగతం చెప్పారు. కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ అండ్ఎబాన్ తమ ప్రసంగంలో బందరుపోర్టు అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని నొక్కివక్కాణించారు.

పరిశ్రమలశాఖ డైరెక్టరు శ్రీ ప్రసాదరెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు శ్రీ మంగళగిరి వెంకయ్యశ్రేష్ఠరావు ప్రభృతులు ప్రసంగించారు. (స్వ. వి.)

గ్రామాధికారులపై క్రిమినల్ చర్యలు

బందరు తహసిల్‌దారు చర్యకు నిరసన

బందర్, డిశంబర్ 16: కోర్టుసమీకాని ఆఫీసుసమలకు హాజర్ కాలేదనే కారణంపై బందర్ తాలూకాలోని 11 మంది గ్రామాధికారులపై బందర్ తహసిల్దార్ క్రిమినల్ చర్యలు జరిపేందుకు తీవ్రవిరసనను తెలియజేస్తూ, కేసులను ఉపసంహరించుకొని స్థానికాధికారులు, గ్రామాధికారుల మధ్య సామరస్యతను పెంపొందించడానికి తహసిల్దారును కోరుతూనూ గతగురువారం బందరు తాలూకా గ్రామాధికారుల సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

ప్రభుత్వం గుర్తించిన రాష్ట్ర గ్రామోద్యోగియ సంఘానికి అనుబంధసంస్థ అయిన తమసంఘం లోగడనుంచిన తీర్మానాలపై ఏమి చర్యలు తీసుకున్నదీ తెలియజేయాలని. ఇకముందు అవసరచర్యలు తీసుకొని వివరాలను తమసంఘానికి తెలియజేయుమని స్థానికాధికారులనుకోరుతూ సమావేశం తీర్మానించింది.

శిస్తు వసూలు విషయంలో అధికారులు వత్తిడి చేసినప్పటికీ చట్టవ్యతిరేకవిధానం అవలంభించక, అలాంటి వత్తిడి వచ్చినప్పుడు సంఘాధ్యక్షునికి వెంటనే తెలియజేయుమని సభ్యులను హెచ్చరిస్తూ మరొక తీర్మానం చేయబడినది.

స్థితిలోవున్న బందరుపోర్టును అభివృద్ధి చేయడానికి తగుచర్యలను తీసుకోవాలని, రేపు ప్రధానఅధికారి కాకినాడలో ఉండడమువల్ల అభివృద్ధి సరిగా జరుగడములేదని ఒక అభిప్రాయము ప్రజలలో వున్నదని అన్నారు.

అమరపరిశ్రమం స్థాపనకు ప్రోత్సహించాలని సూచిస్తూ, ప్రతిపక్షియాదికి విదేశాలపై ఆధారపడకుండా, పారిశ్రామిక రంగములో స్వయంసమృద్ధిని సాధించాలని ఆయన చెప్పారు.

యంత్రాల సహాయంతో స్వసహాయం చేయడంద్వారా ఉత్పత్తిని పెంచాలని కూడ ఆయన అన్నారు.